

వేమనపల్లి, జూలై 9 (ప్రభాత సమాచారం)

# ప్రసవవేదన..ఆరోగ్య రోదన

■ పట్టించుకోని ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది.. ■ సమ్మెలో ఉన్నామంటూ నిర్లక్ష్య సమాధానం
■ పురిటి నొప్పులతో కన్నీరు పెట్టుకున్న నిండు గర్భిణీ ■ మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలో ఘటన

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించేందుకు వెళ్లిన నిండు గర్భిణీకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో ప్రసవవేదన తప్పలేదు. పురిటి నొప్పులు భరించలేక ఆమె కుటుంబ సభ్యులు చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఘటన వేమనపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సభ్యుల వివరాల ప్రకారం మండల కేంద్రంలోని సుఖ ప్రసవం కోసం పుట్టింటికి వచ్చిన నిండు గర్భిణీ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉదయం 8 గంటలకు కొండగోర్ల సోనియా రెండవ కాన్పు ప్రసవం కోసం వెళ్లిన సమయంలో ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎవరూ లేకపోవడం అటెండర్ కూడా లేకపోవడం విడ్డూరం. ఆస్పత్రిలో బెడ్ పై ఉండి పురిటి నొప్పులు భరించలేక ప్రసవ వేదన భరించలేక తప్పనిసరి పరిస్థితులలో అత్యవసరంగా అంబులెన్స్ ద్వారా చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది ఎవరూ లేకపోవడం పట్ల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో వైద్య సిబ్బంది లేకుండా ఎటు వెళ్లారని ప్రభుత్వాసుపత్రి వెళితే సుఖప్రసవం జరుగుతుందని వచ్చిన మాకు ప్రసవవేదన తప్పలేదని వైద్య సిబ్బంది పనితీరుపై కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మారుమూల మండల కేంద్రం లో పనిచేసే వైద్య సిబ్బంది అత్యవసర సమయాల్లో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాల్సిన సిబ్బంది సైతం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా సిబ్బంది లేకపోవడం ఇక ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల్లో సిబ్బంది పనితీరుపై చెప్పనక్కర్లేదు. అక్కడ పనిచేసే వైద్య సిబ్బంది అంతా వారి ఇష్టం ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారు వారికే తెలియదు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన రోగులకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షల మారుతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలలో సుఖ ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికీ మండల కేంద్రంలో అందుకు భిన్నంగా వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

**సిబ్బంది సమ్మెలో ఉన్నారు : వైద్యాధికారి రాజేష్**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్రంలో ప్రసవానికి వచ్చిన సమయంలో సిబ్బంది ఎవరు లేరని వైద్యాధికారి ఫోన్లో సంప్రదించగా సిబ్బంది అంత ఈరోజు సమ్మెలో ఉన్నారని ఆస్పత్రిలో ఎవరు లేరని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.

వైద్యుల నిర్లక్ష్యంపై 'ప్రభాత సమాచారం'లో ప్రచురితమైన కథనం


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 11 జూలై 2025 | ■ 13 పేజీలు


# కదిలించిన కథనం

- ప్రభాత సమాచారం కథనానికి స్పందన
- వేమనపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఉపవైద్యాధికారి
- ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి
- మంచిర్యాల జిల్లా ఉపవైద్యాధికారి సుధాకర్ నాయక్

# జోరు వాన
# ఉప్పొంగిన ప్రాణహిత

- వందలాది ఎకరాల్లో నీట మునిగిన పత్తి పంట
- లో లెవల్ వంతెనపై పారుతున్న వరద నీరు..
- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు.. వంకలు..
- అనేక గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు
- కుమ్రం భీం ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి నీటి విడుదల
- అడ ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల..
- ఉగ్రరూపం దాల్చిన ప్రాణహిత, పెన్‌గంగ నదులు
- వరద ఉధృతికి పలుచోట్ల మునిగిన పుష్కరఘాట్లు
- వరద ఉధృతికి దిందా వాగులోయువకుడి గల్లంతు
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి ఆరా తీసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు..
- అత్యవసరమైతే డయల్ 100, 8712656557

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కౌటాల మండలంలోని తుమ్మిహట్టి వద్ద ప్రాణహిత నది ఉగ్రరూపం దాల్చి నిండుగా ప్రవహిస్తున్నది. గురువారం సాయంత్రానికి పుష్కఘాట్ పూర్తిగా మునిగిపోయింది. మహారాష్ట్రలోని వైన్‌గంగా, వార్దా నదుల నుంచి భారీగా వరద రావడంతో ప్రాణహిత నిండుకుండను తలపిస్తున్నది. గుండాయిపేట, వీర్దండి, తాటిపల్లి గ్రామాల్లోని పంట పొలాల్లోకి బ్యాక్ వాటర్ వచ్చి వరి, పత్తి పంటలు నీట మునిగాయి. సిర్పూర్(టీ) మండలం వెంకట్రావ్‌పేట వద్ద వార్దా నదిలోకి భారీగా వరద రాగా, వంతెనను తాకుతూ ప్రవహిస్తున్నది. దహెగాం మండలంలోని ప్రాణహిత పరివాహక గ్రామాలైన మొట్లగూడ, రాంపూర్,దిగడ రావులపల్లి గ్రామాల్లో పత్తి,కంది తదితర పంటలు నీట మునిగినట్లు రైతులు తెలిపారు. పెద్దవాగు, ప్రాణహిత నది పరివాహక గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విక్రమ్ అన్నారు. పెంచికల్‌పేట్ మండలంలోని ప్రాణహిత నది, పెద్దవాగు, బొకివాగు, ఉచ్చ మల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎస్ఐ అనిల్‌కుమార్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌తో మొర్లిగూడ, జిల్లేడ, నందిగాం గ్రామాల్లో దాదాపు 200 ఎకరాల పత్తి నీట మునిగింది. చింతలమానేపల్లి మండలం కేతిని సమీపంలోని వాగులో కోర్సిని మడుగు వద్ద కేతిని గ్రామానికి చెందిన సెడ్మెక సుమన్ (18) గురువారం మధ్యాహ్నం గల్లంతయ్యాడు. కుమ్రం భీం ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చి చేరుతున్నది. అధికారులు రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు.



వివరాలు12లో

## అప్రమత్తంగా ఉండండి

### కలెక్టర్‌కు మంత్రి జూపల్లి ఫోన్..



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు ఫోన్ చేశారు. ప్రాణ, ఆస్తి నష్ట జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ.. సహాయక చర్యలు చేపట్టామని, ప్రాజెక్టుల వద్ద భారీ బందోబస్తుతో పాటు, సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు.



పోలీసులమంటూ బెదిరింపులు

# ఆపై డబ్బులు వసూలు

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బెంగళూరు, చెన్నైలలో రూ.18 లక్షల మోసం
- మోసగించిన డబ్బులతో మేకల వ్యాపారం ■ నష్టాలు రావడంతో మళ్ళీ మోసాలు
- ఐదుగురిపై కేసు, నలుగురి అరెస్టు ■ వాహనాలు, వెండి, బంగారం స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2

వారు పోలీసులుగా అవతారమెత్తారు. నేను ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నుంచి ఎస్సైని మాట్లాడుతున్నాను.. మీరు దొంగ బంగారం కొన్నారు. మీ మీద కేసు నమోదు కాకుండా ఉండాలంటే డబ్బులు పంపించాలంటూ బెదిరించారు. వ్యాపారికి అనుమానం వచ్చి ఇచ్చోడ ఎస్సైకి ఫోన్ చేయడంతో నకిలీ పోలీసులని తేలింది. నకిలీ ఎస్సైగా అవతారం ఎత్తిన వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో

## గురుపౌర్ణమి

వ్యాస, గురుపౌర్ణమి సందర్భంగా గురువారం పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలువురు తమ గురువులను ఘనంగా సత్కరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సాయిబాబా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పుష్పార్చనలు, విశేషాలంకరణాలు నిర్వహించారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని వ్యాస మహర్షికి ఎమ్మెల్యే రామారావు పటేల్ పట్టు వస్త్రాలను సమర్పించారు.



# విద్యార్థులే వర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు



2

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్
- బాసర ట్రిపుల్ ఐటీలో వసతులపై సమీక్ష
- సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు
- రద్దీ సమయాల్లో ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి..
- గోదావరి ఘాట్ల వద్ద సమస్యలపై ఆరా
- భద్రతను మరింత పెంచాలని ఆదేశం

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం బాసర ఆర్జీయుకేటిని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఛాంబర్‌లో అధికారులు, బోధన సిబ్బందితో సమావేశమై, విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతులపై సమీక్ష నిర్వహించారు. ప్రవేశాల ప్రక్రియ, అభివృద్ధి పనుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, బాసర ట్రిపుల్ ఐటీ దేశానికే గర్వకారమని, విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లన్నారు.



## పోలీసులమంటూ బెదిరింపులు
# ఆపై డబ్బులు వసూలు

- డబ్బులు వసూలు చేస్తున్న ముఠా అరెస్ట్ రిమాండ్
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బెంగళూరు, చెన్నైలలో రూ.18 లక్షల మోసం
- మోసగించిన డబ్బులతో మేకల వ్యాపారం
- నష్టాలు రావడంతో మళ్ళీ మోసాలు
- ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు
- ఐదుగురిపై కేసు, నలుగురి అరెస్టు రిమాండ్‌కు రలింపు
- వాహనాలు, వెండి, బంగారం స్వాధీనం
- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

**ఇచ్చోడ, జూలై 10 (ప్రభాత సమాచారం)**
వారు నకిలీ పోలీసులుగా అవతారమెత్తారు. నేను ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నుంచి ఎస్సైని మాట్లాడుతున్నాను.. మీరు దొంగ బంగారం కొన్నారు. మీ మీద కేసు నమోదు కాకుండా ఉండాలంటే ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు పంపించాలంటూ బెదిరించారు. సదరు వ్యాపారికి అనుమానం వచ్చి వెంటనే ఇచ్చోడ ఎస్ఐ అధికారిక నంబర్‌కు ఫోన్ చేయడంతో నకిలీ పోలీసులని తేలింది. నకిలీ ఎస్ఐగా అవతారం ఎత్తిన వారిని గుర్తించి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. అరెస్ట్ అయిన నిందితులు అందరూ ఆదిలాబాద్ జిల్లాలో ఎలాంటి మోసాలకు పాల్పడలేదని, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలలో మోసాలకు పాల్పడ్డారనీ ఎస్పీ స్పష్టం చేశారు. గురువారం ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలను వెల్లడించారు. గత నెల జూన్ 27వ ఇచ్చోడ ఎస్ఐ పురుషోత్తం కూ కొండొజు నరసింహచారి (రంగారెడ్డి జిల్లా నివాసి) అనే వ్యక్తి ఫోన్ చేసి, తన సోదరుడు చేపూరి సతీష్ కుమార్కు 6301395160 నంబర్ నుండి కాల్ వచ్చిందని, అవతలి వ్యక్తి తాను ఇచ్చోడ పీఎస్ ఎస్ఐ నర్సిరెడ్డిని అని పరిచయం చేసుకుని, నాలుగు సంవత్సరాల క్రితం 11 గ్రాముల దొంగ బంగారం కొన్నా రని, కేసు కాకుండా ఉండాలంటే ఫోన్/గూగుల్ పే ద్వారా డబ్బులు పంపాలని చెప్పారని ఫిర్యాదు చేశారు. అనుమానం వచ్చి, ఎస్ఐ ఇచ్చోడ అధికారిక నంబరు ఫోన్ చేయగా, అది నకిలీ పోలీసు అని తెలడంతో ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో రెండవ సారి ఈ నెల జూలై 4న రుద్రంగి కిరణ్ కుమార్ (హైదరాబాద్ నివాసి) అనే వ్యక్తి ఇచ్చోడ ఎస్ఐ కి ఫోన్ చేసారు. బాధితునికి 9866193420 నంబర్ నుండి కాల్ చేసి ఎస్ఐ నర్సిరెడ్డి, ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నుండి మాట్లాడుతున్నా నని బుకాయించి, దొంగ బంగారం కొన్నారని బెదిరించి డబ్బులు పంప మని కోరగా, గూగుల్ పే ద్వారా రూ.150 పంపినట్లు తెలిపారు. తర్వాత అనుమానం వచ్చిన ఎస్ఐ ఇచ్చోడకు తెలియజేయగా, అది కూడా నకిలీ పోలీసు అని తెలిసింది. రెండవ కేసును వెంటనే ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. కేసుల దర్యాప్తు ప్రక్రియలో భాగంగా, సాంకేతిక ఆధారాల ద్వారా నలుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నామని ఎస్పీ తెలిపారు. నిం దితుల వద్ద నుండి ఒక బెలానో కారు, ఒక బుల్లెట్ బైక్, ఆటో, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. నిందితులందరూ నల్గొండ జిల్లాకు చెందిన వారని ఎస్పీ వెల్లడించారు.







## బాదంపల్లిలో ఇసుక డంప్ సీజ్

**జన్నారం, జూలై 10 (ప్రభాత సమాచారం)**
మండలం బాదంపల్లిలో అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంప్‌ను సీజ్ చేశామని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ భానుచందర్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అవసరం ఉన్నవారు తహశీల్దార్ అనుమతి తీసుకోవాలన్నారు. విచ్చలవిడిగా గ్రామాల్లో ఇసుక కుప్పలు వేసుకొని అధిక ధరలకు అమ్ముకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాక్టర్ యజమానులు అక్రమంగా నిలువలు ఉంచితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నామన్నారు. సీజ్ చేసిన ఇసుకను త్వరలో వేలం వేస్తామన్నారు. తక్కువ ధరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు విక్రయిస్తామన్నారు. రెవెన్యూ, పోలీసులుపాల్గొన్నారు.

## కొమురం భీం ప్రాజెక్టుకు జలకళ

**ఆసిఫాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. గత రెండు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కొమురం భీం ప్రాజెక్ట్ లోకి భారీ వరద వచ్చి చేరుతోంది. దీంతో గురువారం అధికారులు ప్రాజెక్టులోని 2 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలారు. ప్రాజెక్టు నీటి మట్టం 243 మీటర్లు కాగా.. ప్రస్తుతం 237 మీటర్లకు చేరింది. ఇఫ్లో 850 క్యూసెక్కులు ఉంటంతో రెండు గేట్లు0.1 మీటర్లు ఎత్తి 480 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో దిగువ ప్రాంతాల్లో గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



# ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షం.. కుప్పకూలిన ఇళ్లు







**నార్నూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ ఉమ్మడి మండలంలో గురువారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు లోతట్ట ప్రాంతాలు జలమయమయ్యాయి. నార్నూరు మండలంలోని బారిక్ రావు గూడ, ధన్ను గూడ, గాదిగూడ మండలంలోని మారుతి గూడ, కూనికాసా గ్రామాల సమీపంలోని వాగులు వరద నీటితో ఉప్పొంగాయి. దీంతో గ్రామ గిరిజనుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరద నీరు తగ్గేవరకు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. బారికరావు గూడలో గిరిజనులు సాహసంతో వాగు దాటే ప్రయత్నాలు చేశారు. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారి, దాబా, అర్జుని ప్రధాన రహదారిపై లో లెవెల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

**కుప్పకూలిన ఇళ్లు..**
గాదిగూడ మండల కేంద్రానికి చెందిన భీంరావ్ ఇల్లు ఒక్కసారిగా కుప్ప కూలింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం పడడంతో ఒక్కసారిగా ఇల్లు కుప్పకూలిందని తెలిపారు. వర్షపు నీరుతో తినుబండరాలు, నిత్యవసర సరుకులు తడిచిపోయాయన్నారు. ఒక్కసారిగా కుటుంబ సభ్యులు బయటికి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు స్పందించి విచారణ చేపట్టి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు

**బెల్లంపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**
గురు పౌర్ణమి వేడుకలు అశేష భక్త జనం మధ్య ఘనంగా జరిగాయి. పట్టణంలోని బూధబంగ్లా ప్రాంతంలోని శిరిడీ సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు భక్తి పారవశ్యంలో జరుపుకున్నారు. గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు అత్యంత పవిత్రంగా పూజలో మునిగిపోయారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వందలాది మంది భక్తులు షిరిడీ సాయి దేవాలయానికి తరలి వెళ్లారు. భక్తులతో దేవాలయం పోటెత్తింది. గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు దేవాలయంలో పూజలు చేశారు. మహిళలు, పిల్లలు సాయి పూజలో నిమగ్నయ్యారు. షిరిడీ సాయిబాబాను వేలాది మంది భక్తులు వెళ్ళి దర్శనం చేసుకున్నారు. వేద పండితులతో అర్చనలు, పూజలు చేపించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని షిరిడిసాయి



దేవాలయంలో 108 కళశాలలతో పవిత్ర గంగాజలంతో జరిగిన అభిషేకం విశేషంగా చెప్పుకోవచ్చు. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల కోసం నిర్వాహకులు అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయం ఉత్సవ నిర్వహణ కమిటీ తగిన ఏర్పాట్లు, సదుపాయాలు కల్పించింది. దేవాలయం ప్రాంగణం కిటకిటలాడింది.

## రోడ్డు మైసమ్మకు ప్రత్యేక పూజలు

**జన్నారం, జూలై 10 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల గూడ్స్ వెహికల్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం రోజున రోడ్డు మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. వాహన దారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చల్లగా చూడాలని మైసమ్మ ను పూజించారు. అనంతరం యూనియన్ సభ్యులంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల గూడ్స్ వాహన యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.





# సికిల్ సెల్ పరీక్షలు చేయించుకోవాలి

## హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్

**జన్నారం, జూలై 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కవ్వాల్ గిరిజన బాలికా ఆశ్రమ పాఠశాలలో గురువారం సికిల్ సెల్ అనీమియాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ ఫెసిలిటేటర్లుగా పాల్గొని విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా రుగ్మత గురించి వివరణాత్మకంగా వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్ మాట్లాడుతూ .. "సికిల్ సెల్ అనీమియా ఒక జెనిటిక్ (వంశపారంపర్య) రక్త వ్యాధి. ఈ వ్యాధిలో ఎర్ర రక్త కణాలు వక్రాకారంలోకి ( కొడవలి ఆకారంలోకి) మారి రక్త ప్రసరణలో ఆటంకం కలిగిస్తాయన్నారు. ఇది ప్రధానంగా గిరిజన సమాజాల్లో ఎక్కువగా కనిపిస్తున్న సమస్య. ముందస్తుగా రక్త పరీక్షలు చేయించుకోవడం, వైద్య సలహాలు పాటించడం ద్వారా దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు" అని వివరించారు. సబ్ యూనిట్ అధికారి నాందేవ్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, బోదకాలు, మెదడు వాపు వ్యాధులను సంక్రమించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అన్ని గిరిజన పాఠశాలల్లో సికిల్ సెల్ అనీమియా నిర్ధారణకై రక్త పరీక్షల శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. గిరిజన బాలికా ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ చందర్,సూపర్ వైసర్ రాంబాబు, ఎంఎల్ హెచ్ పీ మౌనిక, ఏఎన్ఎం స్రవంతి, హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ పాల్గొన్నారు.





# ముదిరాజ్‌ల సంక్షేమానికి పెద్ద పీట

## ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ముథోల్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
ముదిరాజ్‌ల సంక్షేమానికి తన వంతుగా పాటు పడతానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. గురువారం భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో రూ.12 లక్షలతో నిధులతో నిర్మించనున్న పెద్దమ్మ తల్లి ఆలయానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దశలవారీగా ఆలయాన్ని అభివృద్ధి పరచనున్నట్లు చెప్పారు. కామోల్, కుంసర గ్రామాల మధ్యలో ఆలయం నిర్మించడంతో భక్తులకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం అందరికీ ఉండా లని రైతులంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు మన సమస్యలను దృష్టికి తీసుకురాగా, సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రుణాలు విడుదల చేయాలని నిరసన

**మంచిర్యాల, జూలై 10 (ప్రభాత సమాచారం)**
బీసీ కార్పొరేషన్ రుణాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జేబుకు నల్ల రిబ్బన్ లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి బీసీ కార్పొరేషన్ రుణాలు విడుదల చేసిన పాపాన పోలేదనీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అధికారం చేపట్టి 18 నెలలు అవుతుందని, రుణాలు విడుదల చేస్తున్నాం దరఖాస్తు చేసుకోండని చెప్పిన ప్రభుత్వం దరఖాస్తు చేసుకొని రెండు నెలలు అవుతున్న సబ్సిడీ రుణాలు ఊసే లేకపోవడం బాధాకరం అన్నారు. ఎంతో ఆశతో నిరుద్యోగ బీసీ యువత స్వయం ఉపాధికై దరఖాస్తు చేసుకొని రెండు నెలల కాలం అవుతున్న సబ్సిడీ రుణాలు విడుదల చేసిన దాఖలాలు లేవనీ, ఇప్పటికైనా బీసీ నిరుద్యోగ యువతకు రుణాలు విడుదల చేసి కాంగ్రెస్ పార్టీ బీసీ నిరుద్యోగ యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగ యువతతో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, శాఖపురి భీంసేన్, కీర్తి భిక్షపతి, చంద్రగిరి చంద్రమౌళి, ఆరెంధుల రాజేశం, లక్ష్మీనారాయణ, అంకం సతీష్, షేక్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



# గురువే సమాజానికి మార్గదర్శకుడు

**ముథోల్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
గురువే సమాజానికి మార్గదర్శి అని భైంసా మండల బీజేపీ అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి అన్నారు. మండలంలోని దేగాం జడ్. పి. హైస్కూల్ లో గురుపూర్ణిమను పురస్కరించుకొని మహిళ మోర్చా ఆధ్వర్యంలో మహిళ టీచర్లను సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఎవరు ఎంత ఎత్తుకు ఎదిగినా గురువులను విస్మరించవద్దన్నారు. కార్యక్రమంలో జడ్. పి హైస్కూల్ టీచర్లు, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు, యోగా టీచర్లు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### సీసీఐ పునఃప్రారంభం

# అభినందనీయం

## సీసీఐ సాధన కమిటీ సభ్యులు
## త్వరలో రాష్ట్ర మంత్రితో భేటి

**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ పరిశ్రమను పునఃప్రారంభించడానికి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి కుమారస్వామి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఢిల్లీలో సమావేశమై ఆదిలాబాద్ లో సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం పట్ల సానుకూలంగా స్పందించడాన్ని సీసీఐ సాధన కమిటీ స్వాగతిస్తుందని, అభినందిస్తుందని సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్, కో కన్వీనర్ విజ్జగిరి నారాయణ తెలిపారు. గురువారం సుందరయ్య భవనంలో విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీసీఐ సాధన కమిటీ ప్రతినిధి బృందం ఏప్రిల్ నెలలో ఢిల్లీకి పయనమై కేంద్ర మంత్రి కుమారస్వామిని కలిశామన్నారు. ఆరు నెలల్లో సీసీఐ పరిశ్రమ పునః ప్రారంభానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభిస్తామని హామీఇచ్చినట్టు తెలిపారు. హామిని చ్చినట్లు గానే చర్యలు ప్రారంభించడం అభినందనీయమన్నారు. సీసీఐ పునః ప్రారంభం కోసం సీసీఐ సాధన కమిటీ గత మూడు ఏండ్లుగా నిర్విరామంగా పోరాడుతున్నామన్నారు. ఆ పోరాట ఫలితమే నేటి కదలిక అన్నారు. జిల్లా ఎంపీ, ఎమ్మెల్యే సీసీఐ పునః ప్రారంభం ప్రక్రియలో సానుకూల పాత్రను పోషించాలని విజ్ఞప్తి చేశారు. సీసీఐ ప్రారభమైతే జిల్లా పారిశ్రామికంగా ఒక ముందడుగు వేసినట్టు అవుతుందన్నారు. జిల్లా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. సీసీఐ పునఃప్రారంభం అయ్యేంత వరకు జిల్లా ప్రజల సహకరంతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్ర పరిశ్రమల శాఖ ఎంమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను కలువనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సాధన కమిటీ నాయకులు కొండ రమేష్, లోకరీ పోశెట్టి, బండి దత్తాత్రి, జగన్ సింగ్, అన్నమొల్ల కిరణ్, ఈశ్వర్ దాస్, విట్టల్ పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## బెల్లంపల్లి ఏసిపి ఎన్ రవికుమార్

**బెల్లంపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**
యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిస కావద్దని సమాజంలో గంజాయి, మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచి వేస్తామని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ స్పష్టం చేశారు. నేర రహిత సమాజ స్థాపనలో భాగంగా పట్టణంలోని విద్యానగర్, చెంచు కాలనీలలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ షీటర్లు, రౌడీషీటర్లు, సంఘ విద్రోహక శక్తుల ఇళ్లపై ఆకస్మిక దాడులు, తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పాత నేరస్తులు, పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, యువతను తప్పుదోవ పట్టించే గంజాయి అమ్మకం, రవాణా, వినియోగం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించడమే పోలీస్ శాఖ లక్ష్యం అని అన్నారు. ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకాన్ని ప్రోత్సహించినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కాలనీలో పర్యటించి ప్రతి షీటర్ ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి వారి జీవన శైలిని, ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. "గతాన్ని వదిలిపెట్టి, మంచిగా బతకి సమాజంలో గౌరవ ప్రదమైన జీవితం గడపాలని, మీ పిల్లల బంగారు భవిష్యత్తు ను నాశనం చేయవద్దని సూచించారు. పోలీసుల హెచ్చరికలను పెడచెవిన పెట్టి, నేర ప్రవృత్తిని పునరావృతం చేస్తే, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం పాత బస్టాండ్ జయ శంకర్ చౌరస్తాలో పట్టణ సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో 'నాకాబందీ' నిర్వహించారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. అదేవిధంగా, కార్లకు పరిమితికి మించి అమర్చిన బ్లాక్ ఫిల్మ్ లను తొలగించి, యజమానులకు జరిమానాలు విధించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై రాజశేఖర్, కాసిపేట ఎస్సై ప్రవీణ్, దేవపూర్ ఎస్సై ఆంజనేయులు, అదనపు ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.



# ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో నిర్మల్ జిల్లాకు గుర్తింపు




## రాష్ట్రవ్యాప్తంగా మహిళా సాధికారికానికి ఆదర్శంగా నిలిచిన నిర్మల్

నిర్మల్, జూలై 10 (ప్రభాత సమాచారం)
ఇందిరా మహిళా శక్తి సంబరాలు బుధవారం హైదరాబాద్ లోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాటాడుతూ, మహిళల సాధికారికంలో నిర్మల్ జిల్లా రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు వంటి అంశాల్లో నిర్మల్ జిల్లా అగ్రగామిగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లా మహిళా సంఘాలు నిర్మల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల్ని నిర్మల్ జిల్లా మహిళలు సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, నిర్మల్ మహిళా సంఘాలు అన్ని రకాల రుణాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్నాయి. బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు లలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. ఇప్పటికే ఎన్నో అవార్డులు కూడా సాధించాయని పేర్కొన్నారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, మహిళా సంఘాల బృందాలు పాల్గొన్నారు.




## మంచిర్యాల వాసికి డాక్టరేట్

మంచిర్యాల, జూలై 10 (ప్రభాత సమాచారం)
విద్యారంగ సమస్యలపై 27 సంవత్సరాలుగా పోరాడుతూ పరిష్కారానికి, సంఘ బలోపేతానికి కృషి చేసిన, కరోనా కాలం నుంచి చేస్తున్న సేవలను హెూప్ థియోలాజికల్ యూనివర్సిటీ గుర్తించి మంచిర్యాల వాసి, విద్యావేత్త రాపోలు విష్ణువర్ధన్ రావుకి డాక్టరేట్ పురస్కారం అందజేశారు. 1998లో ప్రైవేట్ కళాశాలలో గణిత అధ్యాపకునిగా విద్యా బోధన ప్రారంభించి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేసి, 2003లో ప్రైవేట్ కాలేజీ స్థాపించారు. 2011 నుంచి రివిలేషన్ పాఠశాలను నడిపిస్తూ, 2024లో గుడిపేటలో రివిలేషన్ ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలను స్థాపించి విద్య సేవలు అందించారు. తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నో సేవలు అందించారు. విష్ణు వర్ధన్ రావు సేవలను గుర్తించిన హెూప్ ఆఫ్ థియలాజికల్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. డాక్టరేట్ ను అందుకున్న రాపోలు విష్ణువర్ధన్ రావును జిల్లాలోని విద్యాసంస్థల యాజమాన్యాలు పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## గురుపౌర్ణమి వేళ.. గురువులకు సన్మానం

బెల్లంపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి పట్టణంలో గురు పౌర్ణమిని పురస్కరించుకొని బీజేపీ పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో గురువులకి సన్మానం చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా యోగా గురుజి రెవెల్లి రాజలింగు, శిశు మందిర్ స్కూల్ ప్రధాన ఆచార్యులు ఇంగు భాగ్యలక్ష్మి, నృత్య కళ హనుమన్న మధుకర్, కూచిపూడి నాట్య కళాకారులు అల్లాడి అర్చనను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా గురు స్థానంలో ఉండి అన్ని రంగాలలో విద్యాబుద్ధులు అందిస్తున్న గురువును సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోయల ఎమాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, సీనియర్ నాయకులు పానుగంటి మధు, జిల్లా కార్యదర్శి కోయల్కర్ గోవర్ధన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు జిదుల రాములు, వేల్పుల రాజయ్య, గంపల చంద్రమౌళి, పట్టణ కార్యదర్శి గుడిసెల రాజశేఖర్, రాజేశ్వరి, తోటపల్లి ఓం సాయి, నాయకులు పాల్గొన్నారు.




## బీజేపీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు



మందమర్రి, జూలై 10 (ప్రభాత సమాచారం)
గురు పౌర్ణమి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ హాజరై మాట్లాడారు. గురు పౌర్ణమి సందర్భంగా యోగా, సాంస్కృతిక రంగాల్లో తమ సేవలు అందించిన గురువులను సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం యోగా గురువు ముల్కల్ల శంకర్, నృత్య గురువు ఉప్పులేటి నరేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, రాష్ట్ర నాయకులు పానుగంటి మధు, పట్టి కృష్ణ, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పోతునూరి రాజేందర్, శనిగారపు శ్రీనివాస్, దుర్గం సత్యంబాబు, సీనియర్ నాయకులు కొంతం రాజు, గాదె రాములు, మారం రంజిత్ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలుగా పుల్లేటి శ్యామల

ఇచ్చోడ, జూలై 10 (ప్రభాత సమాచారం)
జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలుగా ఇచ్చోడా మండల కేంద్రానికి చెందిన పుల్లేటి శ్యామల ను నియమించారు. నూతనంగా ఎన్నికైనటువంటి పుల్లేటి శ్యామలను మండల నాయక్ పోడ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. తనపైన ఎంతో విశ్వాసం ఉంచి ఈ పదవిని కట్టబెట్టిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటూ తన పదవికి సరైన న్యాయం చేస్తానని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు పుల్లేటి శ్యామల తెలిపారు.





## భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ముథోల్, జూలై 10 (ప్రభాత సమాచారం)
బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసర ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలతో కలెక్టర్‌ను సత్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని నిర్వహిస్తూ చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు శుద్ధమైన తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలన్నారు. క్యూలైన్లు, ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, రద్దీ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రత పెంచడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్య బృందాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు బస సదుపాయాలు కల్పించాలని సూచించారు. గోదావరి స్నానఘట్టాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజినీరింగ్, పోలీసు అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ఎవ్వరూ వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భక్తులు బట్టలు మార్చుకునేందుకు తగిన గదులను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థాన వసతిగృహాన్ని కలెక్టర్ పరిశీలించి, మరమ్మతుల నిర్మాణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఇన్‌చార్జి డిఆర్‌డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీవో అశోక్, పోలీసులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల సాధన



### అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యా బోధన చేసి వెనుకబడిన విద్యార్థులలో కనీస అభ్యాసన సామర్థ్యాలను సాధించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం వాంకిడి మండలం బెండర గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలను చేపడుతుందని, ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వెనుకబడిన విద్యార్థులలో అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. ప్రత్యక్షంగా కంప్యూటర్ సహాయంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ బోధన పద్ధతిపై ప్రదర్శన ద్వారా వివరించారు. విద్యా బోధన విధానం, గణితం సాధన, భాషను తెలుసుకోవడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతి నిర్వహణపై వివరించారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యత గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, మండల విద్యాధికారి శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## పంచాయతీ, గృహ నిర్మాణశాఖ అధికారులతో నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం

**నిర్మల్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సీజనల్ వ్యాధుల నివారణ, వనమహోత్సవం తదితర అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం జరగకూడదని, మండలాల వారీగా మార్కింగ్, గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. అర్హులైన వారు నిర్మాణం చేయని పక్షంలో ధృవీకరణ తీసుకుని వారి పేర్లు తొలగించాలన్నారు. అవసరమైన వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణకు ఫాగింగ్, బ్లీచింగ్, కాలువల శుభ్రత పనులు నిరంతరం చేపట్టాలని తెలిపారు. ఫీవర్ సర్వేలు, ఔషధాల సరఫరా, రోగనిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి జ్వరాలు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వారం 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని, మహిళా సంఘాల సభ్యులకు రక్త పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, ఇప్పటికే నాటిన మొక్కల పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జడ్పీ సీఈఓ గోవింద్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, అధికారులు, పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**రామకృష్ణాపూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని స్థానిక భగత్ సింగ్‌నగర్ ఏరియాకు చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 56 మంది విద్యార్థులకు యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ గత ఎనిమిది సంవత్సరలుగా పలు సేవ కార్యక్రమల ద్వారా పేదలకు, విద్యార్థులకు సహాయం అందించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. తమ స్వచ్ఛంద సంస్థకు విరాళాలు అందిస్తున్న పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు, అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, సాగర్ రెడ్డి, గూడ సత్తన్న, కోక్కుల సతీష్, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్‌కె గ్రూప్ ఆధ్వర్యంలో ఈనెల 12న రిమ్స్ ఆస్పత్రిలో వైద్య పరికరాల పంపిణీ



**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
ఈనెల 12న అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి 19 రకాల వైద్య పరికరాలను అందిస్తున్నానని డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యవస్థాపకులు ఎస్ కె గ్రూప్ చైర్మన్ జె.కృష్ణ తెలిపారు.రిమ్స్ ఆస్పత్రిలో తగినన్ని వైద్య పరికరాలు లేకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని అన్నారు. విషయం తన దృష్టికి రాగానే మానవ దృపథంతో ఎస్ కె గ్రూప్ ద్వారా రూ. 1 కోటి 60 లక్షలతో వైద్య పరికరాల కొనుగోలుకు సహాయం చేయటం జరుగుతుందని అన్నారు.రోగులకు మెరుగైన వైద్యం అందించటమే లక్ష్యంగా రాబోవు రోజుల్లో మరింత సేవ చేస్తానని తెలిపారు. శనివారం రిమ్స్ ఆస్పత్రిలో వైద్య పరికరాల పంపిణీ ఉంటుందని, ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కృష్ణ కోరారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

**సిర్పూర్ (యు), జూలై 10 (ప్రభాత సమాచారం)**
రక్తదానం చేదాం ప్రాణదాతలమవుదామని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్ రావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవంత్ రావు మాట్లాడుతూ... నా పుట్టినరోజుని శుభాకాంక్షలతో కాకుండా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రుల్లో అనేక మంది రక్తం లేక ఇబ్బందులు పడుతున్నారని రక్తదానం చేయడం ద్వారా వారికి జీవదానం చేసినవారిగా నిలవవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మే త విశ్వనాథ్, సింగిల్ విండో చైర్మన్ కేంద్రే శివాజీ,



బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొడసం ధర్మారావు, మాజీ సర్పంచ్ ఆత్రం ప్రకాష్, నాయకులు అర్క నాగోరావ్, కుంరం భీంరావ్, గ్రామ పటేల్ ఆత్రం ఆనంద్ రావు పాల్గొన్నారు.



# 'బుద్ధునితో నా ప్రయాణం'నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 10 (ప్రభాత సమాచారం)**
అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించనున్న "బుద్ధునితో నా ప్రయాణం" నాటకాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో నాటకం నిర్వాహకులు కూన రవి, దాసరి వెంకటరమణ లతో కలిసి నాటకం సంబంధిత గూడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన సాయంత్రం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని మ్యాక్స్ భవనం పైన గల శుభం కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించనున్న బుద్ధునితో నా ప్రయాణం నాటక ప్రదర్శనను ప్రజలు, మేధావులు, బౌద్ధ వాదులు అందరూ తిలకించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాటకం నిర్వాహకులు సంకె శ్రీనివాస్, గొట్టే కుమార్, గొర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గానికి సన్మానం

**ఖానాపూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
నూతనంగా ఎన్నికైన గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యవర్గానికి బిజెపి ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. అలాగే సంఘంలో గురు పౌర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, అంకం మహేందర్, నాయిని సంతోష్, దాసరి శ్రీనివాస్, కొండ సురేష్, సుధాకర్, ఎనగందుల నారాయణ, మధిరె శ్రీనివాస్, ఎడ్ల రాజేశ్వర్, బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులు నిమ్మగడ్డ సందీప్, ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సరస్వతి అభిషేక్, కోశాధికారి వెంకటేష్, సభ్యులు సంతోష్, రేవంత్ తదితరులు ఉన్నారు.



# ఉద్యాన, వాణిజ్య పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలి

## కమిషన్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీరా ప్రేమ్ సింగ్




**ఆసిఫాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కమిషన్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎండి అబ్దుల్ నదీమ్ కుద్దుసి, కాగజ్ నగర్ ఉద్యాన అధికారి సుప్రజ, మ్యాట్రిక్స్ కంపెనీ సి.ఈ.ఓ. ఉదయ్ కుమార్, ఇతర అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ.. ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేసేలా, సాగు విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో దీర్ఘకాలిక పండ్ల తోటలైన మామిడి, జామ, నిమ్మ, పనస, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్ సాగుతోపాటు ఆయిల్ ఫామ్ తోటల పెంపకానికి ప్రభుత్వం తరపున రాయితీలు అందించడం జరుగుతుందని తెలిపారు. అంతర్ పంటలుగా కూరగాయలు, పూల తోటలు, సుగంధ ద్రవ్యాలు, పెసర, మినుములు వంటి పప్పు ధాన్యాలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖ నుండి కూరగాయల సాగుకు 50 శాతం, శాశ్వత పందిరి, మల్చింగ్ సాగుకు 50 శాతం, బిందు సేద్య పరికరాలలో 90 శాతం, స్ప్రింక్లర్లు, తుంపర సేద్య పరికరాలలో 75 శాతం, వెదురు సాగుకు 75 శాతం, ఫామ్ మెకనైజేషన్ క్రింద ఉద్యాన పంటలకు గాను పవర్ విడర్, పవర్ టిల్లర్, నాప్ సాక్ స్ప్రేయర్, బ్రష్ కట్టర్‌లపై 40 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల కొరకు అందించే పథకాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా వివరాలు తెలియచేయాలని, నాణ్యత గల ఆయిల్ ఫామ్ మొక్కల ను రైతులకు అందించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని తెలిపారు. ఉద్యాన శాఖ పథకాల లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులు అందుబాటులో ఉండాలి

**తాండూరు పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ - సీజనల్ వ్యాధులపై వైద్య సేవలపై సూచనలు**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజు**

**తాండూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
తాండూరు మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆకస్మికంగా పర్యటించారు. గురువారం తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వైద్య సిబ్బంది, వైద్యులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రసవాలను చేయాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలోని లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. మందులు, వైద్య పరికరాలను తనిఖీ చేశారు. తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీలకు అన్ని సౌకర్యాలు ఉన్నవని దానికి తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే పాము, కుక్క కాటు మొదలైన వాటి మందులు, వ్యాధులు ప్రబలినప్పుడు తీసుకోవలసిన చర్యలపై సూచనలు చేశారు. సంబంధించిన మందులు వివరాలను తెలుసుకున్నారు. అంతేకాకుండా జిల్లాలో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని రౌండ్ క్లాత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఏదైనా ప్రసూతి కి సంబంధించిన గర్భవతులు గానీ,ఇంకా ఎమర్జెన్సీ వైద్య కేసులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కీటక జనత వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటివి అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వ్యాధుల ప్రభావిత గ్రామాలలో సకాలంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలనీ చెప్పారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాపిడ్ రెస్పాన్స్ టీం అదేవిధంగా ఉపకేంద్రంలలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ప్రతి ఆశా దగ్గర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు విధిగా పరీక్షలు చేయాలని, అదే విధంగా డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ, మున్సిపల్ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ మండల వైద్యాధికారులు కోఆర్డినేషన్ మీటింగులు ఏర్పాటు చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభావిత గ్రామాలు దూరము ఎలాంటిది కమ్యూనికేషన్ ట్రాన్స్పోర్ట్ లేని గ్రామాలలో ఉన్న ఈడిడి దగ్గర ఉన్న గర్భవతులను తరలించడానికి ప్రణాళికల సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా 108, 102 అంబులెన్స్ సర్వీస్ లను ఉపయోగించుకోవాలని తెలిపారు. కుటుంబ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా రేపటినుండి జరిగే కుటుంబ సంక్షేమ కార్యక్రమాల పైన అవగాహన కల్పించాలన్నారు. తాతకాలిక పద్ధతులు, శాశ్వత పద్ధతుల గురించి అర్హులైన దంపతులకు తెలియజేయాలన్నారు. జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.



## 13న బంగారు మైసమ్మ బోనాల జాతర

**బెల్లంపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండల శివారులోని కన్నాల జాతీయ రహదారి వద్ద కొలువైన బంగారు మైసమ్మ ఆలయంలో ఈ నెల 13న బోనాల జాతర నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాజలింగం తెలిపారు. బోనాల జాతరలో పట్టణ ప్రముఖులు, అన్ని పార్టీల నాయకులు, మహిళలు హాజరై అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గల్లంతైన సుమన్ కోసం
## గాలింపు ముమ్మరం

**చింతలమానేపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**



కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం పరిధిలోని దిందా వాగులో గురువారం దుర్ఘటన చోటు చేసుకుంది. కేతిని గ్రామానికి చెందిన సెడుమకే సుమన్ (18) అనే యువకుడు చెరకు పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా వాగులో పడి గల్లంతయ్యాడు. ఈ ఘటనపై స్థానికులు సమాచారం అందించారు. గల్లంతైన యువకుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. వివరాలు తెలియాల్సి ఉంది.

# పెరుగుతున్న ప్రాణహిత నది ప్రవాహం

**కోటపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**
ప్రాణహిత నది ప్రవాహం పెరుగుతుంటంతో నది తీరం వెంట సాగు చేస్తున్న పత్తి పంట నీట మునిగిపోతుంది. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాణహిత నదిలోకి కొత్త నీరు వచ్చి చేరుతుండగా నది ఒడ్డు పైకి ఎక్కి ప్రవహిస్తుండటం వల్ల వెంచపల్లి, జనగామ, ఆలుగామ, పుల్లగామ, అన్నారం, సిర్సా తదితర గ్రామాలలో సాగు చేస్తున్న పత్తి పంట నీటిలో మునిగింది. కోటి ఆశలతో రైతులు పత్తి పంటను సాగు చేయగా మొలక దశలో ఉన్న పత్తి ప్రాణహిత నీటిలో ఉండిపోయింది. క్రమక్రమంగా ప్రాణహిత ప్రవాహం పెరుగుతుండటం వల్ల పంట నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. నది ప్రవాహం



పెరుగుతుండగా లోతట్టు ప్రాంతాలను తహసీల్దార్ రాఘవేంద్రరావ్, ఎస్సై రాజేందర్, ఆర్ఐ శ్రీనివాసు పరిశీలించారు. ప్రాణహిత నదిలోకి చేపల వేటకు వెళ్లవద్దని, పడవలలో ప్రయాణం చేయవద్దని సూచించారు.

# మానవత్వాన్ని చాటుకున్న గ్రామస్తులు

## ఆవుకు ఘనంగా అంత్యక్రియలు



**బజార్‌హత్నూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని మహాదేవుని ఆలయానికి (శివాలయం) చెందిన ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు మానవత్వాన్ని చాటుకొని డబ్బు వాయిద్యాల నడుమ ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. 20 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన సబ్బిడి పుష్పలత, నందు కుటుంబ సభ్యులకు చెందిన అవును మహాదేవుని మందిరానికి విరాళంగా అందించారు. అప్పటి నుంచి అది 16 దూడలకు జన్మనించ్చింది. 20 ఏండ్లుగా ఆలయ సేవలో ఉన్న ఆవు చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అంతా ఏకమై మేళ తాళాల నడుమ గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని వీధుల గుండా అంతిమయాత్రగా వెళ్లి ఆలయ ప్రాగాణంలో శాస్త్రోకంగా దహన సంస్కారాలు పూర్తి చేశారు.



## సింగరేణిలో పదవీ విరమణ
## ఉద్యోగికి చెక్కు అందజేత

**రెబ్బెన, జూలై 10 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్ వాలిడేషన్ అయినా ఉద్యోగి రామగిరి రాజంకు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి చెక్కు అందించారు. బెల్లంపల్లి ఏరియాలోని కైరుగూడ ఓపెన్ కాస్ట్‌లో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్న రామగిరి రాజం మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయ్యారు. ఇందుకు సంబంధించిన చెక్కును జీఎం అందజేశారు. వచ్చిన డబ్బులు పొదుపుగా వాడుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని , కుటుంబ సభ్యులతో ఆనంద మైన జీవితం గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జూపాక రాజేష్ , డీజీఎం ఐఈడీ ఉజ్వల కుమార్ బెహరా, పర్సనల్ హెచ్‌వోడీ రాజేశ్వరరావు, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## తానూర్‌లో యూరియా కోసం
## అన్నదాతల పడిగాపులు

**తానూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
ఖరీఫ్ సీజన్ ఆరంభమైనా కాని ప్రభుత్వం యూరియా సరఫరాలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం 9 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారం తెలుసుకొని తానూర్ హంగిర్గా సొసైటీ కార్యాలయం వద్ద మహిళలు,అన్నదాతలు బారులు తీరారు. బయట మార్కెట్లో యూరియా లేకపోవడంతో రైతులు ప్రభుత్వం అందించే యూరియా పైనే ఆశలు పెట్టుకున్నారు.



# జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**ఉట్నూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బుక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఖానాపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూరు మండల మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంద్ర జైవంత్ రావు కోరారు. గురువారం ఉట్నూరు మండల కేంద్రంలోని ప్రెస్ భవన్ వద్ద జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం హామీని అమలు చేయడం లేదని ఆరోపించారు. తమ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన నోటిఫికేషన్ల ఆధారంగానే ఉద్యోగాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఖానాపూర్ లో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో 60 కంపెనీల ప్రతినిధులు హాజరు అవుతున్నారని వివరించారు. పదవ తరగతి నుంచి డిగ్రీ, బీటెక్ వరకు చదువుకున్న నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భరత్ చౌహాన్, ధరణి



రాజేష్, ముజీబ్ ఖాన్, దూట మహేందర్, సిడాం సోనేరావు, సత్యం, దావుల రమేష్, సాజిద్, సూర్యకాంత్ యాదవ్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి పాటుపడాలి

- పథకాల అమలులో పారదర్శకత అవసరం
- అర్హులైన వారికి 'ఉపాధి' జాబ్ కార్డులు ఇవ్వాలి
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఎరువుల కొతర లేకుండా చర్యలు తీసుకోవాలి
- దిశా సమావేశంలో ఎంపీ గోడం నగేష్
- పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు





**ఆసిఫాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

జిల్లా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పాటుపడాలని ఎంపీ గెడం నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయం పర్యవేక్షణ కమిటీ, జిల్లా స్థాయి దిశ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 973 అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయని 137 అంగన్‌వాడీ టీచర్ల ఖాళీలు, 357 ఆయాల ఖాళీలు ఉన్నాయని ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లలు, బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలకు పౌష్టిక ఆహారం అందింస్తున్నామని జిల్లా సంక్షేమాధికారి భాస్కర్ వివరించారు. ఎంపీ మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని సీడీపీఓలు, సూపర్‌వైజర్‌లు సందర్శించాలని తెలిపారు. బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడ పిల్లల చదువు, ఆరోగ్యంపై ప్రతి కళాశాలలో, పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ గ్రామాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ పథకం కింద ప్రతి ఆవాస గ్రామాలలో శుద్ధమైన తాగునీటిని అందించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు కలుషితమైన నీరు తాగి వ్యాధులు బారిన పడకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందించాలని తెలిపారు. విద్యుత్ శాఖాధికారులు ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద ప్రతి పీవీటీజీ గ్రామాలలో సూర్య ఘర్ పథకంద్వారా విద్యుత్ లేని గృహాలను గుర్తించి విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిర్యాణి మండలం గోవెన గ్రామ పంచాయతీలో విద్యుత్ సరఫరా లేని ఆవాస ప్రాంతాలకు వెంటనే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన ప్రాంతాలో అదనపు విద్యుత్ స్తంభాలు, తీగలను అమర్చాలని చెప్పారు. ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం కింద గిరిజన పోడు పట్టాదారుల భూములలో బోరువెల్స్, బావులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ పథకం కింద జిల్లాలో 19 రహదారులు, 31 వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకుంటుందన్నారు. అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలన్నారు. జాతీయ రహదారుల శాఖ ఆఆధ్వర్యంలో జిల్లాలో జతీయ రహదారికి ఇరువైపులా గ్రామాలలో సర్వీసు రహదారులు, మురుగు కాలువలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి సాయిబాబా ఆలయం నుంచి గుండి అండర్‌పాస్ వరకు పనులు చేపట్టాలని తెలిపారు. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ గ్రామాలలో 12 రకాల వైద్య సేవలు అందించేందుకు 10 మొబైల్ వాహనాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సమ్మన్ కిసాన్ నిధులను అర్హులైన ప్రతి రైతులకు అందించాలన్నారు. జిల్లాలో యూరియా కొరతలు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. జిల్లాలో భారత్ సంచార్ నిగం లిమిటెడ్ టవర్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రతి మారు మూల గ్రామానికి సేవలను అందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో భాగంగా మారు మూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి జిల్లా కేంద్రానికి అనుసంధానం చేయాలని తెలిపారు.

కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి జిల్లాలో నెలకొన్న సమస్యలు గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, జిల్లా అటవీ అదికారి నీరజ్‌కుమార్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీఎంహెచ్‌వో సీతారాం, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు, ఆర్అండ్‌బీ ఈఈ సురేందర్, పంచాయతీ రాజ్ ఈఈ కృష్ణ, డీపీవో భిపి, జడ్పీ సీఈఓ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో నేర రహిత సమాజ స్థాపనే లక్ష్యం

**మందమర్రి, జూలై 10 (ప్రభాత సమాచారం)**

నేరరహిత సమాజ స్థాపనే లక్ష్యమని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పేర్కొన్నారు. గురువారం మందమర్రి పట్టణంలోని జాతీయ రహదారిపై డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం కాలినడకన చెంచు కాలనీ, విద్యానగర్ కాలనీల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయించే వారిపై నిఘా ఉంటుందన్నారు. అక్రమంగా మత్తు పదార్థాలు, గంజాయి తరలించినా, విక్రయించినా, సేవించినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాలలు, పాఠశాలల్లో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఆటో డ్రైవర్లు, ద్విచక్రవాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అనంతరం పాత బస్టాండ్ నాకా బందీ కార్యక్రమం నిర్వహించి నంబరు ప్లేట్లు లేని, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాజశేఖర్, ప్రవీణ్, ఆంజనేయులు, అదనపు ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిండుకుండలా ప్రాణహిత.. మునిగిన పుష్కర ఘాట్లు

**కౌటాల, జూలై 10 (ప్రభాత సమాచారం)**



మహారాష్ట్రలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కౌటాల మండలం తుమ్మిడి హెట్టి గ్రామ సరిహద్దులో గల ప్రాణహిత నదిలో వరద నీరు నిండుకుండను తలపిస్తోంది. ప్రాణహిత నదిలోకి మహారాష్ట్ర నుంచి పెనుగంగా , వార్ధా నదులలో భారీగా వరద నీరు చేరడంతో ప్రాణహితలో వరద ప్రవాహం భారీగా పెరిగింది. మహారాష్ట్రలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కౌటాల మండలం తుమ్మిడి హెట్టి గ్రామ సరిహద్దులో గల ప్రాణహిత నదిలో వరద నీరు నిండుకుండను తలపిస్తోంది. ప్రాణహిత నదిలోకి మహారాష్ట్ర నుంచి పెనుగంగా , వార్ధా నదులలో భారీగా వరద నీరు చేరడంతో ప్రాణహితలో వరద ప్రవాహం భారీగా పెరిగింది. గురువారం సాయంత్రానికి ప్రాణహిత నది ఒడ్డున గల పుష్కర ఘాట్లకు సమాంతరంగా వరద నీరు చేరాయి. దీనితో వార్ధా నది పరివాహక ప్రాంతాల్లోని గుండైపేట, తాటిపెల్లి, వీర్దండి గ్రామ శివారులలోని పంట పొలాల్లోకి వరద నీరు చేరింది. సిర్పూర్ మండలం వెంకట్రావుపేట్ గ్రామాల సరిహద్దులోని బ్రిడ్జిని వరద నీరు తాకింది. ఇప్పటివరకు కౌటాల, సిరిపూర్‌లో వర్షం కురువకపోవడంతో కుంటలు చెరువులలో ఎక్కడా నీరు రాలేదు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**ఆసిఫాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ పట్టణంలో గురుపౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబా అలయంలో అర్చకులు మధుకర్‌శర్మ, సాయిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గత వారం రోజుల నుంచి ఆలయంలో గురుచరిత్ర పారాయణం నిర్వహించారు. సాయంత్రం పల్లకసేవ నిర్వహించారు. సరస్వతి శిశు మందిర్‌లో గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించారు. వ్యాసమహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి విశిష్ఠతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కోటేశ్వర్, ఉపాధ్యాయులు శారద, అమరావతి, సత్యనారయణ, కమిటీ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. అన్నీ



ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రబంధకారిని అధ్యక్షులు చిలువేరు ప్రవీణ్, కార్యదర్శి కొడిపాక సత్యనారాయణ, రిటైర్డు ఎంఈఓ వినోద్, భవానీ, రోజా, ధనలక్ష్మి, శ్రావణి, లావణ్య, ఊర్మిళ, సాగర్, శ్రావణి సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పట్టణంలో శ్రీ దేవానంద స్వామి ఆశ్రమంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు పాదుకలకు పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురు పూర్ణిమ సంధర్భంగా గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సిర్పూర్ పేపర్ మిల్లు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా జీ.ఎం ఎం ఎస్ గిరి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

**సిర్పూర్(యు) :** మండల కేంద్రంలో గల హన్మన్-సాయిబాబా ఆలయంలో ఉదయం నుంచే భక్తులు గురు షౌర్ణిమ పూజలు నిర్వహించారు. జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, నాయకులు తోడసం ధర్మరావు, మాజీ సర్పంచ్ ఆర్క నాగోరావు, అనిల్‌కుమార్ సాయిబాబా ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. మహగాంలో సంత్ సురోజీ బాబా శిష్యులు పాల్గొని పూజలు చేశారు.

**చింతలమానేపల్లి :** మండలంలోని కర్జవెల్లి గ్రామంలో ఓంకార ఆశ్రమం, రాధాకృష్ణ మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు.

**కౌటాల :** మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం గురు పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని అందజేశారు.

# నిర్మల్ పోలీసుల ఆధ్వర్యంలో గాంజా గస్తీ

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి
## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**ఖానాపూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, గురువారం నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెంబి మండలం గుమ్మన యంగ్లాపూర్, కోలంగూడ గ్రామంలో నిర్మల్ పోలీసులు గాంజా గస్తీ నిర్వహించారు. ఆ గ్రామానికి సాధారణ కాలంలోనే ఎండ్ల బండ్లపై రాకపోకలు కొనసాగుతాయి. అటువంటిది వర్షాకాలం వస్తే వాగు పొంగి రాకపోకలు పూర్తిగా నిలిచి పోయి ఊరికి, బయట ప్రపంచానికి సంబంధాలు తెగిపోతాయి. అట్లాంటి గ్రామానికి ఈరోజు జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల, నిర్మల్ ఏఎస్పీ రాజేష్‌మీనతో కలిసి దట్టమైన అడవిలో వాగు దాటి గుమ్మన యంగ్లాపూర్ కోలం గూడ గ్రామం చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా ఎస్పీకి గుమ్మన యంగ్లాపూర్ ,కోలం గూడ ఆదివాసులు అత్యంత హర్షాతిరేకాలతో ఘన స్వాగతం పలికారు. ఎడ్లబండ్ల నడుమ,డప్పు చప్పుళ్ళతో, మంగళ హారతులతో, గుస్సాడి నృత్యాల నడుమ ఎస్పీని ఆహ్వానించారు. గుమ్మన యంగ్లాపూర్, కోలం గూడ గ్రామంలో ఆదివాసీల నుంచి ఘన స్వాగతం అందుకున్న అనంతరం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల గ్రామస్థులతో ప్రత్యక్షంగా ముఖాముఖి సంభాషణ నిర్వహించారు.గ్రామ ప్రజల జీవన పరిస్థితులపై ఆరా తీశారు.దగ్గరుండి వారి



సమస్యలను అడిగి ఎంతో ఓర్పుగా తెలుసుకున్నారు.అనంతరం, గ్రామంలో గంజాయి సాగుపై ప్రత్యేక దృష్టి సారించి స్థానికులతో చర్చించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ, "గంజాయి సాగు చట్టరీత్యా నేరం. ఇది చేయడం వల్ల తీవ్ర శిక్షలు పడతాయి. ఎవ్వరూ గంజాయిని సాగు చేయకూడదు అని హెచ్చరించారు. ముఖ్యంగా" యువత గంజాయి బారిన పడకుండా ఉండాలి. కల్తీ కళ్ళు సేవించకూడదు. వీటి వల్ల జీవితాలను నాశనం చేసుకోకండి" అని హితవు పలికారు. గ్రామస్తులు గుల్ఫారం కల్లు, తెల్ల కల్లు గురించి ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామస్తులందరితో గంజాయి సాగు చేయం, కల్తీ కల్లు సేవించము అని ప్రమాణం చేయించారు. దాదాపు 200 మంది గ్రామస్థులు, ముఖ్యంగా యువత ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పాఠశాలను సందర్శించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు, పిల్లలకు బిస్కెట్లు మరియు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. మీ పరిసర ప్రాంతాల్లో గాంజా లేదా ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయం జరుగుతున్న సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్ కు కాల్ చేయండి. మీ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు. యువత గంజా వైపు ఆకర్షితమవకుండా క్రీడలవైపు మళ్లించేందుకు, వాలీబాల్ లను, వాలీబాల్ నెట్ లను ఎస్పీ పంపిణీ చేశారు.అవసరమైన కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా 100 మందికి పైగా నిరుపేద ఆదివాసులకు జిల్లా ఎస్పీ రేషన్ సరఫరా చేయడం జరిగింది.వర్షాకాలం నేపథ్యంలో పొలాల్లో కష్టపడే రైతులు తడవకుండా ఉండేందుకు వారి రక్షణ కొరకు ప్లాస్టిక్ కవర్లు పంపిణీ చేయడం జరిగింది. ఖానాపూర్ సిఐ అజయ్ కుమార్, ఎసిబి ఇన్స్పెక్టర్ సమ్మయ్య,ఆర్ ఐ రమేష్, పెంబి ఎస్ఐ హనుమండ్లు, ఆర్.ఎస్.ఐలు, గ్రామస్తులు ఉన్నారు.





# వర్షపునీటిని ఒడిసి పట్టాలి

## కేంద్ర జలశక్తి శాఖ భూగర్భజల శాస్త్రవేత్త రాంబాబు

**నెన్నెల, జూలై 10 (ప్రభాత సమాచారం)**

వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలో ఇంకేలా కృషి చేస్తే భావితరాలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని కేంద్ర జలశక్తి శాఖ భూగర్భజల శాస్త్రవేత్త కొల్లి రాంబాబు అన్నారు. జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులను పరిశీలించేందుకు కేంద్ర బృందం గురువారం మండలంలో పర్యటించింది. ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్‌పిట్స్, ఫారంపాండ్, ఊటకుంటలను బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ నీటి సంరక్షణ, పారుదల సామర్థ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందన్నారు. భూగర్భ జలాల పెంపులో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాల్లో ఇంటికో ఇంకుడుగుంత నిర్మించుకోవాలని సూచించారు. ఇళ్లలో వాడుకునే నీటిని రోడ్లపైకి వదలకుండా ఇంకుడు గుంతల్లోకి మళ్లిస్తే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. మండలంలో చేపట్టిన పనులపై కేంద్ర బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. డీఆర్‌డీఏ నోడల్ ఆఫీసర్ సదానందం, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్, ఉపాధిహామీ టెక్నికల్ సభ్యులు సత్యనారాయణ, మధు, ఇన్‌చార్జి ఎంపీడీవో వీణా, ఏపీవో నరేష్, ఈసీ స్వామి ఉన్నారు.

# మరో వివాదంలో బుగ్గ దేవాలయం పూజారి..!

## పూజారినీ సస్పెండ్ చేయాలి..
## రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు మహిళ, దంపతుల ఫిర్యాదు



**బెల్లంపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి బుగ్గ దేవాలయం పూజారి రాంబట్ల వేణుగోపాల శర్మపై మరోసారి దేవదాయశాఖ కమిషనర్‌కు చేసిన ఫిర్యాదు చర్చనీయాంశంగా మారింది. గురువారం కమిషనర్ కు కాసిపేట మండలం బుగ్గ గూడెంకి చెందిన గుండ భీమక్క, గణపతి దంపతులు హైదరాబాద్ కు వెళ్లి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. బుగ్గ దేవాలయం పూజారి రాంబట్ల వేణుగోపాల శర్మ ఇటీవలనే పలు ఆరోపణ నేపథ్యంలో ఆయననూ పూజారి విధుల నుంచి సస్పెండ్ చేశారు. నేల తిరగకుండానే మళ్లీ ఆయన పూజారీగా బుగ్గ దేవాలయంలోనే విధులు చేపట్టారు. ఆయన అర్చక వృత్తిని ధర్మబద్ధంగా న్యాయబద్ధంగా నైతికంగా చేపట్టడం లేదన్న ఆరోపణలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారు. దీప దూప నైవేద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా దేవాలయానికి వచ్చే మహిళా భక్తుల పట్ల అర్చకుడి ముసుగులో అనైతికంగా వ్యవహరిస్తున్నారనీ, పిల్లలు కానీ భక్తురాళ్ళపట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని అర్చక వృత్తికి అన ర్హుడనీ వెంటనే సస్పెండ్ చేయాలని భీమక్క గణపతి దంపతులు కమిషనర్ కు చేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. బుగ్గ దేవాలయంలోనే పూజారిగా పని చేస్తున్న వేణుగోపాల శర్మ తన పలుకుబడితో ఇక్కడే చిరకాలంగా ఉంటున్నాడు. మహిళా భక్తుల పట్ల ఆయన వ్యవహరిస్తున్న తీరు ను ఎవరూ ధైర్యంగా చెప్పడానికి ముందుకు రావడం లేదనీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేవాలయానికి వచ్చే మహిళా భక్తుల పట్ల వ్యవహరించిన తీరుగానే తన పట్ల కూడా అసభ్యకరంగా, దురుసుగా వ్యవహరిస్తున్నాడని భీమక్క గణపతి దంపతులు ఆ ఫిర్యాదులో ఆరోపించడం సంచలనంగా మారింది. తనకున్న పలుకువడితో ఏమి చేసినా చెల్లుతుందనే రీతిలో ఆయన భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్నాడని వారు ఆరోపించారు. ఇలా అనేక ఆరోపణల తో సస్పెండ్ అయిన ఆయన మళ్లీ విధులు చేపట్టి తన ప్రవర్తనను యధాతధంగా కొనసాగిస్తున్నాడని తెలిపారు. దేవాలయం వద్ద ఎంతో కాలంగా కొబ్బరికాయలు, ఇతర పూజ వస్తువులు విక్రయిస్తున్న తనను పూజారి వేణుగోపాల శర్మ అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. కొబ్బరికాయలు గుడి ప్రాంగణంలో విక్రయించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. తన ప్రవర్తనను ఎదిరించినందుకు కక్ష కట్టి తనను ఇబ్బందులకి గురి చేస్తున్నాడని వాపోయారు. దేవాలయం వద్ద పూజారి వ్యవహరిస్తున్న తీరును అవసరమైతే సీసీ కెమెరా ఫుటేజీ లను పరిశీలించి విచారణ చేయాలని భీమక్క గణపతి దంపతులు దేవదాయ శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. మహిళా భక్తుల పట్ల చిత్తం వచ్చినట్లు వ్యవహరిస్తున్న ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ కు విన్నవించిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. ఓ పూజారీ పై సాక్షాత్తు ఓ మహిళ తనపై అసభ్యకరంగా వ్యవహరిస్తున్నాడని భర్తతో కలిసి దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం బెల్లంపల్లిలో దుమారం లేపింది. ఈ విషయం పై స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ కూడా భీమక్క గణపతి దంపతులు కలిసి విన్నవించారు. అవాంఛనీయ చర్యలకి పాల్పడుతున్న పూజారిపై చర్య తీసుకొని తనకు న్యాయం చేయాలని భీమక్క గణపతి దంపతులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను వేడుకున్నారు.



# రాపిడ్ ఫీవర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**నార్నూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా రాపిడ్ ఫీవర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ డీఎంహెచ్‌వో కుడ్మెత మనోహర్ వైద్య సిబ్బందికి సూచించారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం ధాబా కె గ్రామంలో ఝరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో రాపిడ్ ఫీవర్ సర్వే శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవను అందించేలా కృషి చేయాలన్నారు, గ్రామాలలో అపరిశుభ్రత లోపించకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. పరిశుభ్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. రాపిడ్ ఫీవర్ సర్వేలో భాగంగా ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వందశాతం ప్రసవాలు జరిగేలా చూడాలని గుర్తించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారి సంజీవ్, ఎంవో నాందేవ్, హెచ్‌ఈవో ఆడే సంజయ్, హెచ్ ఎస్ శ్రీదేవి, వైద్య సిబ్బంది సురేఖ, రత్న, కల్పన, ప్రకాష్, మోహన్ తదితరులున్నారు.

# ప్రాణహితకు వరద

## నీట మునిగిన పంటలు

**కోటపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు పొటెత్తుతుండడంతో కోటపల్లి మండల శివారు ప్రాణహిత నది ఉగ్రరూపం దాలుస్తుంది. నిన్నటి వరకు నిలకడగా ఉన్న నదిలో గురువారం వరద ప్రభావం పెరుగుతుంది. ప్రవాహం ఇలాగే కొనసాగితే రాత్రి వరకు వేవనపల్లి, కోటపల్లి మండలాల్లోని నది తీరాన సాగు చేసిన పత్తి చేలను కమ్మేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య



**ఇంద్రవెల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**

మద్యం మత్తులో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ధనోరా(బీ)గ్రామపంచాయతీ పరిధిలోని ఇన్‌కర్‌గూడ గ్రామంలో జరిగింది. ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. ఇన్‌కర్‌గూడ గ్రామానికి చెందిన ఎల్నారే అనిల్, ఉమా దంపతులకు ఎల్నారే శుభం(23) ఏకైక కుమారుడు. డిగ్రీ పూర్తి చేసి ఇంట్లోనే ఉంటున్నాడు. కొన్ని రోజులుగా మద్యానికి అలవాటు పడగా ఈ నెల 7న తల్లి ఉమా కొడుకును మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన శుభం వ్యవసాయ చేనుకు వెళ్లి గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు విషయాన్ని వివరించాడు. దీంతో అతడిని గ్రామస్థుల సహకారంతో ఆదిలాబాద్ ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గురువారం మధ్యాహనం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.




# ధనుష్ కొత్త ప్రాజెక్ట్..

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస ప్రాజెక్టులు, విజయాలతో దూసుకెళ్తున్నారు. తాజాగా తన 54వ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో ధనుష్ ఒక కాలిపోయిన పత్తి పొలం ముందు నిలబడి ఉన్నారు. "కొన్నిసార్లు ప్రమాదకరంగా ఉండటమే బ్రతకడానికి ఏకైక మార్గం" అనే ట్యాగ్ లైన్ పోస్టర్ ని విడుదల చేశారు. ఇది సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. పోస్టర్ చూస్తుంటే థ్రిల్లర్, క్రైమ్, భావోద్వేగ డ్రామా కలయికగా ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది. "పోర్ తొళిల్" సినిమాతో విమర్శకుల ప్రశంసలు పొందిన విఘ్నేష్ రాజా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. దీంతో ఈ కాంబినేషన్ పై అంచనాలు మరింత పెరిగాయి. వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై డా. ఈషరి కె. గణేష్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ధనుష్ జోడీగా ప్రేమలు బ్యూటీ మమిత బైజు హీరోయిన్ గా నటిస్తోంది. జయరామ్, సూరజ్ వెంజరమూడు, కే.ఎస్. రవికుమార్, కరుణాస్, పృథ్వీ పాండియరాజన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.





# పూజారి లైంగికంగా వేధించాడు...

మిస్ గ్రాండ్ మలేషియా 2021 విజేత లిషల్లిని కనారన్ మలేషియాలోని ఓ భారతీయ పూజారిపై సంచలన ఆరోపణలు చేశారు. ఆశీర్వాదాల నెపంతో మలేషియాకు చెందిన పూజారి తనను లైంగికంగా వేధించాడని ఆరోపించారు. ఈ సంఘటన గత నెలలో మలేషియాలోని సెపాంగ్‌లోని మరియమ్మన్ ఆలయంలో జరిగిందన్నారు. కనారన్ తన బాధను ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ ద్వారా పంచుకున్నారు. తన తల్లి ఇండియాలో ఉండటంతో జూన్ 21న సెపాంగ్‌లోని మరియమ్మన్ ఆలయాన్ని ఒంటరిగా సందర్శించానని లిషల్లిని చెప్పింది. ఆలయ ఆచారాలు తనకు తెలియకపోవడంతో, ఆమె పూర్తిగా పూజారిపై ఆధారపడింది. ఆశీర్వాదం కోసం తన ప్రైవేట్ రూమ్ కు పిలిచిన పూజారి తనను అసభ్యంగా ఛాతీపై తాకుతూ భారత్ నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలం అంటూ నీటిని తనపై పోశాడని, తన బ్లౌజ్ లోపల చేయితో తాకడానికి ప్రయత్నించాడని ఆమె ఇన్స్టాలో ఆరోపించారు. దీనిపై ఈ నెల 4న మలేషియా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూజారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. కాగా 2021లో మిస్ గ్రాండ్ మలేషియా కిరీటాన్ని గెలుచుకుంది లిషల్లిని కనారన్ . ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు 90 వేల మంది ఫాలోవర్లు ఉన్నారు.

# 'కొత్తపల్లిలో' ఏం జరిగింది..?




రానా దగ్గుపాటి నిర్మాణంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ విడుదలైంది. 'కొత్తపల్లి' అనే గ్రామం చుట్టూ తిరిగే కథగా ఈ సినిమాను రూపొందించారు. పల్లెటూరి నేపథ్యంలో సాగిన ఈ చిత్ర ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకంటోంది. పచ్చటి పొలాలు, మట్టి రోడ్లు, బాల్యం ప్రేమలు పల్లెటూరి జీవితాన్ని గుర్తుచేస్తున్నాయి. హీరో హీరోయిన్ల అమాయకమైన ప్రేమ, సంభాషణలు ఆకట్టుకున్నాయి. అప్పటివరకు సరదాగా సాగిన ఈ ఊరి కథ ఊహించని మలుపు తీసుకుంటుంది. ఊళ్ళో ఏదో అలజడి మొదలవుతుంది! ఆ మిస్టరీ ఏంటి అనేదే 'కొత్తపల్లిలో ఒకప్పుడు' కథ. మొత్తానికి ఈ ట్రైలర్ ప్రేక్షకులలో ఆసక్తిని కలిగించింది. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రవీణ పరుచూరి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో మనోజ్, మౌనిక హీరోహీరోయిన్లుగా నటించారు. అవింద్ర విజయ్, బెనర్జీ, బొంగు సత్తి, ఫణి, ప్రేంసాగర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం జులై 18న థియేటర్స్ లో విడుదల కానుంది. రూటీన్ కథలకు భిన్నంగా మలచిన ఈ గ్రామీణ డ్రామా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.



# వైట్ శారీలో వయ్యారాలు ఒలికిస్తూ నభా అందాలు..

'నన్ను దోచుకుందువటే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన నభా నటేష్ యూత్ ఆడియన్స్‌కు నిద్ర పట్టనివ్వకుండా చేస్తుంది. సోషల్ మీడియాలో శారీతో హాట్ లుక్స్‌తో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'నన్ను దోచుకుందువటే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి ఎంట్రీ. యూత్ ఆడియన్స్‌కు నిద్ర పట్టనివ్వకుండా చేస్తున్న నభా. సోషల్ మీడియాలో హాట్ లుక్స్‌తో శారీలో ఉన్న ఫొటోలు షేర్. నెట్టింట వైరల్ అవుతున్న వైట్ శారీ ఫొటోలు. తనదైన గ్లామర్, యాక్టింగ్ స్కిల్స్‌తో వెండితెరపై మాయ చేస్తున్న నభా

# సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం

## సింగరేణి సీఎండీ స్ట్రాంగ్ వార్నింగ్



**మంచిర్యాల, జూలై 10 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేసి బ్లాక్ లిస్టులో పెడతామని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు, సంబధిత కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం, రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయం లోపు పూర్తి చేయకుండా, తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. బిల్లుల చెల్లింపుల విషయంలో సింగరేణి సంస్థ నుంచి ఎటువంటి జాప్యం లేనప్పటికీ నిర్మాణ సంస్థలు తమ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం సరికాదన్నారు. ఇకనైనా సరే ఇచ్చిన పనులను అక్టోబర్ నెల నాటికి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇకపై ఎటువంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశారు. నిర్మాణ ఏజెన్సీలకు ఇదే చివరి అవకాశంగా భావించాలని, నిర్మాణాలను అక్టోబర్ కల్లా పూర్తి చేయని పక్షంలో సదరు ఏజెన్సీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేస్తామన్నారు. పనుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిన వారిని కంపెనీలో బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బి.ఇ.ఎస్.ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టు లోపు పూర్తి చేయాలని సీఎండీ బలరాం ఆదేశించారు. కాగా కేంద్ర ప్రభుత్వ ' సూర్య ఘర్ యోజన పథకం ' కింద సింగరేణిలో వివిధ భవనాలపై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్) బి.సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్) ఫ్రిజరాల్డ్, పీపీడీ(హెచ్‌వోడీ) విశ్వనాథరాజు పాల్గొన్నారు.



దొరికిన పర్సు పోలీసులకు అప్పగింత..

# ప్రశంసించిన ఏఎస్పీ

**కుభీర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

బస్సు ఎక్కే తొందరలో పర్సును మరిచిపోయి ఇంటికి వెళ్లిన బాధితురాలికి తిరిగి వాటిని అప్పగించిన వైనం నిర్మల్ జిల్లాలో చోటుచేసుకుంది. కుభీర్ మండలం కుప్టి గ్రామానికి చెందిన బోయిడి తిరుమల అనే మహిళ కుభీర్‌లో భైంసా బస్సు ఎక్కే తొందరలో తన చేతిలో ఉన్న మినీ బ్యాగును కూర్చున్న చోటే మర్చిపోయింది. భైంసాకు వెళ్లిన అనంతరం తన బ్యాగు లేదని గమనించింది. చేసేది ఏమీ లేక తన ఇంటికి ఆమె వెళ్లిపోయింది. పర్సులో రూ. 22,416, పట్ట గొలుసులు, వివిధ కార్డులు కలిగిన ఆ బ్యాగు కుభీర్‌కు చెందిన దొంతుల దత్త్రాత్రి కి దొరికింది. ఆయన వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి దొరికిన బ్యాగును ఎస్సై కృష్ణారెడ్డికి అప్పగించారు. అందులో ఉన్న కార్డుల ఆదారంగా మహిళను గుర్తించి సమాచారం అందించి పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. నిర్మల్ అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, కుభీర్ ఎస్సై కృష్ణారెడ్డి బాధితురాలి నుంచి పూర్తి వివరాలు సేకరించి డబ్బులు పట్ట గొలుసులతో కూడిన బ్యాగును మహిళకు అప్పగించారు. ఈ సందర్భంగా నిజాయితీని చాటుకున్న దత్త్రాత్రిని సన్మానించి అభినందించారు.

# ఆంగ్ల భాష అభివృద్ధికి కృషి చేయాలి

**ఆసిఫాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

ఆంగ్ల భాష అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆంగ్లభాషలో సామర్థ్యాల పెంపు లావణ్యం కోసం విభ లీప్ ఫార్వర్డ్ సంస్థ ప్రోగ్రాం నిర్వహిస్తున్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓలు ఉద్దవ్, జగన్ ,ఏటిడిఓ చిరంజీవి, గిరిజన క్రీడా అధికారి మీనారెడ్డి, లీఫ్ ఫార్వ ర్డ్ సంస్థ సభ్యులు లక్ష్మణ్ రావు ,ప్రశాంత్ ,సునీత, రవళి ,రమేష్ ,మ్యాతిన్, రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.




# సనాతన హిందూ ధర్మంలోనే గురువులను పూజించే సంస్కృతి

## ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

గురు పూర్ణిమ సందర్భంగా ఆదిలాబాద్ లోని అతి పురాతనమైన శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠం ను ఎమ్మెల్యే పాయల్ శంకర్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠాధిపతి శ్రీ యోగానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆసారం బాపూజీ ఆశ్రమంలో గురు పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఎక్కడ లేని విధంగా తల్లిదండ్రుల తర్వాత గురువులను పూజించే సంస్కృతి కేవలం హిందూమతంలో ఉందన్నారు. భారతదేశంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టం అన్నారు. హిందూ సం స్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అంద జేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయ్, మోహన్ అగర్వాల్, రవి, స్వామి, ధోని జ్యోతి పాల్గొన్నారు.



మంత్రి దామోదర రాజనర్సింహను

# కలిసిన ఎమ్మెల్సీ దండే విఠల్

**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహను గురువారం హైదరాబాదులోని వారి కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపట్ల జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దామోదర రాజనర్సింహకి వివరించారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వారి వెంట మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, నాయకులు ఉన్నారు.

# బీఎస్పీ జిల్లా సమావేశం



**మంచిర్యాల, జూలై 10 (ప్రభాత సమాచారం)**

చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ సమీక్ష సమావేశం కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు పార్టీ అభ్యర్థులను బలోపేతం చేయడానికి పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తమ వంతు కృషి చేయాలని జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు తెలిపారు.

ప్రమాదమని తెలిసినా.. ప్రాణాలకు తెగించి

# ప్రమాదమని తెలిసినా వాగు దాటుతున్న గ్రామస్తులు

**ఆసిఫాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి సరైన రోడ్లు, బ్రిడ్జిలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, నాయకుల ఆసక్తి లేకపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది. గురువారం పెద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా, ఇద్దరు గ్రామస్తులు ప్రాణాలను సైతం సవాల్ చేస్తూ పీకల్లోతు నీటిలో వాగు దాటి గ్రామానికి చేరుకున్నారు. ఇది ప్రమాదకరమని తెలిసినా, తప్పనిసరి పరిస్థితుల్లో ఇలా చేశామని వారు తెలిపారు.

# పనిచేస్తున్న షోరూంలో చోరీలు.. నలుగురి అరెస్టు

**నిర్మల్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో మోహన్ ఎలక్ట్రానిక్ షోరూంలో విధులు నిర్వహిస్తున్న నలుగురు వర్కర్లు రాత్రి వేళల్లో ఎలక్ట్రానిక్ సామాగ్రిని దొంగిలించిన కేసులో గురువారం అరెస్టు చేసినట్టు రూలర్ సీఐ కృష్ణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై సంజీవ కలిసి వివరాలు వెల్లడించారు. మోహన్ ఎలక్ట్రానిక్ షో రూమ్ లో కొన్ని రోజులుగా ఎలక్ట్రానిక్ వస్తువులు మాయం కావడంతో యజమాని వెంకటరమణ షాపులో పనిచేస్తున్న నలుగురిపై అను మానం వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. షాపులో పనిచేస్తున్న శ్రీకాంత్ జవాన్ జగదీశ్వర్ నవీన్ అనే నలుగురు వ్యక్తులు యాజమాని లేనప్పుడు కస్టమర్ డెలివరీ పేరుతో ఫ్రిడ్జ్ కూలర్లు గ్రీజర్లు టీవీలను బయటకు తరలించే వారిని విచారణలో తేలింది అన్నారు. దీనికి ఆటో డ్రైవర్ నయాన్ ఇస్మాయిల్ సహకరించడంతో నిఘా వేసిన పోలీసులు గురువారం వస్తువులను తరలిస్తుండగా పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధి కల్పిస్తున్న యాజమానికి అందులో పనిచేసే కార్మికులు మోసం చేయడంతో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



# నకిలీపత్రాలు సృష్టించి మోసగించిన ఆరుగురిపై కేసు

**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ టీచర్, ఆయన భార్య ముఠాతో కలిసి నకిలీ పత్రాలు సృష్టించి మోసగించిన ఆరుగురిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. పట్టణంలోని పీహె చేసీ కాలనీకి చెందిన ఆరేవార్ రాజన్నకు దాసరి జ్యోతి, గుగులోత్ బాపురావులు సుపరిచితులు. వీరు తక్కువ ధరకు ప్లాట్లు లభిస్తాయని రాజన్నతో చెప్పారు. దీంతో ఆయనకు సర్వే నంబర్ 68/54/4లోని ప్లాట్ నంబర్లు 28, 29, 30, 65 లు చూపించారు. ఆయన కొనుగోలు చేయడానికి నిర్ణయించుకున్నారు. దాసరి జ్యోతి, గుగులోత్ బాపురావ్ కలిసి కాండవేని సత్యమ్మ, కాండవేని కల్యాణి లు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా గోడ్డెంల శ్రీనివాస్, గుగులోత్ అంబికా, పాలేపు శ్రీనివాస్, భూమన్నల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించారని బాధితుడిని నమ్మబలికారు. 2023 మే 25న ప్లాట్ నంబర్ 65 రాజన్న కుమార్తె అరేవార్ రోజా, ప్లాట్ నంబర్ 28 రాజన్న అల్లుడు గడ్డేవార్ మహేశ్ పేర్లపై, మిగ తా రెండు ప్లాట్ లు 29, 30 రాజన్న పేరుపై రిజిస్ట్రేషన్ జరిగింది. వీటికి గాను వారు రూ. 23 లక్షలు చెల్లించారు. గతేడాది నవంబర్లో ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి వెళ్లిన సమ యంలో అప్పటికే ఆ ప్లాట్లకు ఎవరో ఫెన్సిం గ్ వేసి ఉన్నట్లు గుర్తించారు. బాధితులు నిం దితులైన దాసరి జ్యోతి, బాపురావను అడి గినప్పుడు వారు సరైన సమాధానం ఇవ్వ లేదు. ఆ ప్లాట్లు అప్పటికే మరొకరికి విక్ర యించినట్లు తెలిసింది. రాజన్న ఈనెల 8వ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే దాసరి జ్యోతి ప్రస్తుతం రిమాండ్లో ఉన్నారు. గుగులోత్ బాపురావ్ (ప్రభుత్వ టీచర్), గుగులోత్ అంబికా (ఉపాధ్యాయుడి భార్య), గోడ్డెంల శ్రీనివాస్, పాలేపు శ్రీనివాస్, భూమన్నలపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో ఆదిలాబాద్ రూరల్ సీఐ ఫణిదర్, ఎస్సై విష్ణువర్ధన్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను కాపాడాలి

### అధికారులకు కలెక్టర్ రాజర్షి షా ఆదేశం

**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వ భూములు, స్థలాలు ఆక్రమణ గురికాకుండా తగు చర్యలు చేపట్టాల ని జిల్లా అధికారులను కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. మావల మండలంలోని భట్టిసావర్గం గ్రామంలో సర్వే నెంబర్ 72/8 భూములను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. అగ్రాజా టౌన్ షిప్ లోని రాజీవ్ స్వగృహ భూ సేకరణకు సంబంధించిన స్థలాన్ని సందర్శించి, క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేసి ఆర్డిఓ వినోద్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే ఏడి, రాజీవ్ గృహ జనరల్ మేనేజర్, ఇతర సిబ్బందికి కలెక్టర్ తగు సూచనలు చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయా భూముల పై ఎలాంటి ఆక్రమణలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమణదారుల నుండి కాపాడాలని ఆయన సూచించారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

**మంచిర్యాల, జూలై 10 (ప్రభాత సమాచారం)**

హెచ్‌సీఏ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని జీఎస్సార్ క్రికెట్ గ్రౌండ్‌లో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమైంది. రెండు రోజుల లీగ్ చాంపియన్ షిప్‌లో గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు హైదరాబాద్‌కు చెందిన ఇంపీరియల్ టీంతో తలపడింది. మొదట బ్యాటింగ్ చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు 74.2 ఓవర్లలో 328 పరుగులకు ఆలౌటైంది. ఇంపీరియల్ టీం 9 ఓవర్లలో ఒక్క వికెట్ నష్ట పోకుండా 62 పరుగులు చేసింది. ఆదిలాబాద్ జట్టు నుంచి సింహాద్రి 151, సంతోష్ 129 పరుగులు చేశాడు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



**బెల్లంపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయంగా ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు. గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాంగ్రెస్ ఎల్లప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతోందన్నారు. బుగ్గ ఆలయానికి ఎన్నడూ లేనివిధంగా భక్తుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా గణేష్

**మంచిర్యాల, జూలై 10 (ప్రభాత సమాచారం)**

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ రాష్ట్ర అధిష్టానం అనుమతితో మంచిర్యాల జిల్లా కమిటీ మెంబర్స్ అందరం కలిసి నూతనంగా మంచిర్యాల జిల్లా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ గా పల్లెర్ల గణేష్ కుమార్ ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ కుమార్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర, జిల్లా సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రి సీతక్కపై నోరు పారేసుకుంటే ఖబడ్దార్

### సిరిసిల్లలో లారీలతో తొక్కించిన చరిత్ర మీది కదా..?
### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ




**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ బిడ్డ, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్కను విమర్శించే స్థాయి మాజీ ఎంపీ మాలోతు కవిత, తుల ఉమకు లేదని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగు ణ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మీడియాతో ఆమె మాట్లాడారు. కేటీఆర్ మెప్పు కోసమే మంత్రి సీతక్కపై ఉమ, కవిత అనవసర ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సాటి ఆడబిడ్డ అని చూడ కుండ నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని వాటిపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కేవలం సీతక్క మీద పనిగట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకుల వేధింపులకు అనేక మంది బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సూసైడ్ లేఖలు, సెల్ఫీలు తీసుకొని ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. సిరిసిల్లలో లారీలతో తొక్కించిన చరిత్ర మీదని విమర్శలు గుప్పించారు. జీవో 49 టైగర్ కారిడార్‌కు సంబంధించి ప్రభుత్వ స్థాయిలో సీతక్క మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో జీఓ నెంబర్3ని రద్దు చేస్తే వారిద్దరూ ఎందుకు మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి సీతక్కపై అవాకులు, చెవాకులు పేలుతూ నోరు పారేసుకుంటే ఖబడ్ధార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్, నాయకులు గిమ్మ సంతోష్, గుడిపల్లి నగేష్, నర్సింగ్, సంతోష్, శ్రీలేఖ, రఫీక్, అశోక్, ప్రశాంత్ పాల్గొన్నారు.




## పిల్లలు బడికి వెళ్లేలా ప్రోత్సహించాలి

**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

పిల్లలు బడికి వెళ్లేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యాచరణపై ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ పరేషన్ ముస్కాన్ కార్యక్రమం నిర్వహించిన 10 రో జుల్లో 37 మంది బాలలను గుర్తించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలని సూచించారు. హోటళ్లు, ఇటుకబట్టీలు, వ్యాపార సముదాయాల్లో బాలలను పనిలో పెట్టుకున్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్పీ సురేందర్ రావు, డీఎస్పీ ఎల్.జీవన్రెడ్డి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశే ఖర్, ఇన్స్పెక్టర్లు గుణవంత్ రావు, పద్మ, అసిస్టెంట్ లేబర్ అధికారి రాజలింగు, వినోద్ కుమార్, డీసీపీవో రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైకి పశువులను వదలొద్దు




**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

రోడ్లపైకి పశువులను వదిలితే య జమానులపై కేసులు నమోదు చేస్తామ ని ఆదిలా బాద్ డీఎస్పీ ఎల్.జీవన్రెడ్డి హెచ్చరించారు. గురు వారం జిల్లా కేంద్రంలోని వన్టేన్, టూటౌన్, మా వల పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్లపై తిరుగుతున్న 50 పశువులను గోశాలకు తరలించారు. పశువులను రోడ్లపైకి వదులుతున్నందున వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. పట్ట ణంలో నిత్యం స్పెషల్ డ్రైవ్ చేపట్టి పశువులను రోడ్లపైకి వదిలే యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐలు సునీల్ కుమార్, కరుణకర్ రావు ఉన్నారు.

# 49 జీవోతో కేంద్రానికి సంబంధం లేదు

### కేంద్రంపై నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలి
### జీవో 49 తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే
### ఆదిలాబాద్ ఎంపీ నగేష్




**ఆసిఫాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

జీవో 49 విషయంలో కేంద్రంపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చేస్తున్న నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలని పార్లమెంటు సభ్యులు జి నగేష్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో 49 విషయంలో కేంద్రానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. 2014 లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు బెజ్జూర్ రేంజ్ పరిధిలో రాబందులు ఉన్నాయని వాటిని కాపాడుకోవాలని 2014లో నివేదికను అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ సిఎఫ్‌కు పం పించడం జరిగిందన్నారు. తాజాగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గత జూన్ మాసంలో జీవో 49 తెచ్చిందన్నారు. ఇటీవల జిల్లాకు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు సైతం తాను సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు జీవో 49 రద్దు చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మీనా వేషాలు మానుకొని జీవో 49 ను రద్దు చేయాలన్నారు. జీవో 49 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినట్లు ప్రజలను మభ్యపెడుతున్నారని కేంద్రంపై నెట్టివేయడం సరైనది కాదన్నారు. జిల్లా ప్రజలు తప్పుడు మాటలను నమ్మవద్దన్నారు. కరోనా సమయంలో జర్నలిస్టులకు నిలిపివేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని ఎంపీ దృష్టికి తీసుకురాగా ఈ విషయమై తాము ఎంపీల తో చర్చించుకుంటున్నామని త్వరలోనే పరిష్కారం లభిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల ఎన్నికైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు వేణుగోపాల్, శ్రీనివాసరావు, సాయి, సదాశివులను ఎంపీ నగేష్ బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సమావే శంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం నాయకులు కోట్నాక విజయ్, అరిగెల మల్లికార్జున్, చర్ల మురళి, సొల్లు లక్ష్మి ,కాంద్రె విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## దిందా వాగులో యువకుడి గల్లంతు

### ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, ఒర్రెలు.. రాకపోకలకు అంతరాయం

**చింతలమానేపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**

ఆవుల ను మేతకు తీసుకెళ్లి ఇంటి కి వస్తూ ప్రమాదవశత్తు దిందా వాగులో యువకు డు గల్లంతయిన ఘటన గురువారం చోటు చేసుకుంది. చింతల మనేపల్లి మండలం కేతినీ గ్రామనికి చెందినా సడ్మేక సుమన్ (18) ఆవులను మేతకు తీసుకెళ్లి ఇంటికి తిరుగువస్తున్న క్రమంలో నీటి ఉధృతి పెరిగి దిందా వాగులో కోర్సిని శివారులో గల్లంతయ్యాడు. గల్లంతయిన యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చింత మానేపల్లి మండలంలో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, ఒర్రెల్లో వరద నీరు చేరడంతో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది మండలంలోని దిందా గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో దిందా– కేతిని వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బాబాసాగర్–నాయకపు వాడల్ మధ్యనున్న వాగులో అధికంగా నీటి వరద చేరడంతో నాయకపు వాడకు , బాలాజీ అనుకోడ–రవీంద్రనగర్ ప్రధాన రహదారిపై గల నున్న ఈదుల ఓర్రె పైకి నీళ్లు రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి.







# వానజోరు.. వరద హోరు

■ వందలాది ఎకరాల్లో నీట మునిగిన పత్తి పంట ■ లో లెవల్ వంతెనపై పారుతున్న వరద నీరు.. ■ ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు.. వంకలు..
■ అనేక గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు ■ కుమ్రం భీం ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి నీటి విడుదల ■ అడ ప్రాజెక్టు 2 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల..
■ ఉగ్రరూపం దాల్చిన ప్రాణహిత, పెన్‌గంగ నదులు ■ వరద ఉధృతికి పలుచోట్ల మునిగిన పుష్కరఘాట్లు ■ వరద ఉధృతికి దిందా వాగులోయువకుడి గల్లంతు
■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి ఆరా తీసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి ■ అత్యవసరమైతే డయల్ 100, 8712656557

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నదికి వరద పోటెత్తింది. మండల సరిహద్దులో ప్రవహిస్తున్న ప్రాణహిత నది ఉప్పొంగడంతో తీర ప్రాంతాల్లోని రైతులు సాగు చేసిన పత్తి పంట వందలాది ఎకరాల్లో నీట మునిగింది. మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తోడు అక్కడే ప్రాజెక్టుల గేట్లు ఎత్తి వేయడంతో ప్రాణహిత నదికి వరద నీరు భారీగా పోటెత్తింది. దీంతో ప్రాణహిత బ్యాక్ వాటర్ పంట ఏలలో చేరడంతో రైతులు సాగు చేసిన పత్తి పంట నీట మునిగింది. వరద ఉధృతికి తలాయి, పాత సోమిని గ్రామాల మధ్య వంతెన నీట మునగడంతో రాక పోకలు పూర్తిగా నిలిచిపోయాయి. తలాయి- పాపన్నపేట గ్రామాల మధ్య ప్రధాన రోడ్డుపై ప్రాణహిత బ్యాక్ వాటర్ పారుతుండడంతో రాక పోకలకు ఆటంకం ఏర్పడింది. కుశ్నపల్లి, సోమిని గ్రామాల మధ్య లోలెవల్ వంతెన పై నుంచి భారీగా వరద నీరు పారు తుండడంతో రాకపోకలు స్తంభించి పోయాయి. దీంతో వాగు అవతలి వైపు ఉన్నసుస్మీర్, సోమిని, మొగవెల్లి, ఇప్పలగూడ, పాత సోమిని, గర్రెగూడ, నాగేపల్లి, తలాయి, తిక్కపల్లి, భీమారం మొత్తం 11 గ్రామాలు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ప్రాణహిత తీర ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంట నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలోనే పత్తి పంట నీట మునిగి వేలాది రూపాయలు నష్ట పోయామని రైతులు ఆవేధన చెందుతున్నారు. కాగా పాపన్నపేట, తలాయి తీర ప్రాంతాల్లో నీట మునిగిన పంటలను వ్యవసాయాధికారి నాగరాజు పరిశీలించారు. ప్రాణహిత బ్యాక్ వాటర్ కారణంగా సుమారు పదిహేను వందల ఎకరాల్లో పత్తి పంట నీట మునిగినట్లు అధికారులు అంచనా వేశారు.

**కౌటాల :** కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత పుష్కరఘాట్ పూర్తిగా మునిగి పోయింది. ఎగువ మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాలకు ప్రాణహితలో నీటిమట్టం పెరిగింది. బుదవారం సగం పుష్కరఘాట్ మెట్లు మునిగి పోగా గురువారం నాటికి పూర్తిగా పుష్కరఘాట్ మెట్లు మునిగి పోయాయి. దీంతో సందర్శకులు ప్రాణహిత పుష్కరఘాట్ సందర్శిస్తున్నారు. కాగా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు వెళ్లకూడదని పోలీసు, రెవెన్యూ శాఖ హెచ్చరిస్తున్నారు.

**చింతలమానేపల్లి :** చింతలమానేపల్లి మండలం గూడెం వద్ద మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు రావడంతో ప్రాణహిత నది పరవళ్లు తొక్కుతోంది. వంతెనను తాకే విదంగా వరద నీరు రావడం ఈ ఏడాది మొదటి సారి. నది ప్రవాహం పెరుగుతుండడంతో నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రత్తంగా ఉండాలని పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎవరు కూడా చేపల వేటకు వెళ్లరాదని సూచిస్తున్నారు. వరద ప్రవాహం పెరగడంతో ప్రాణహితకు సందర్శకుల తాకిడి పెరిగింది.

**సిర్పూర్(టి) :** సిర్పూర్(టి) మండలంలోని వెంకట్రాపూట, పోడ్సా వంతెనను ఆనుకుని పెన్‌గంగా నది ప్రవహిస్తుంది. నది పరివాహక ప్రాంతాలైన హుడ్కిలి, మాకిడి, జక్కాపూర్, లోనవెల్లి, వెంకట్రాపేట, లక్ష్మిపూర్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా చేపల వేటకు వెళ్లరాదని తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపీడీఓ సత్యనారాయణ, ఎస్సై కమలాకర్‌లు ఆదేశాలు జారీ చేశారు. అలాగే మండలంలోని కేశవపట్నం, భూపాలపట్నం, హుడ్కిలి, ఇటిక్యాలపహాడ్, మాలిని తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన దారుల్లో వాగులు ఉప్పొంగి పోర్లుతుండడంతో ప్రజలు ఎవరు కూడా దాటే ప్రయత్నం చేయవద్దని తెలిపారు.

**దహెగాం :** మండలంలోని మొట్లగూడ, రాంపూర్, రావులపల్లి, దిగిడ గ్రామాల్లో పంటలు వంలాఇ ఎకరాల్లో నీట మునిగాయి. బ్యాక్‌వాటర్ కారణంగా బ్యాక్ వాటర్ పంట చేనులో నిలిచి పంటలు నష్ట పోతామని రైతులు ఆవేదన చెందుతు న్నారు. అదే విధంగా కుమరం భీం ప్రాజెక్టు గేటు ఎత్తి నీటిని కిందికి వదలడంతో పెద్దవాగులోకి ఉధృతంగా ప్రవహిసోంది.

**పెంచికలపేట :** మండల వ్యాప్తంగా గురువారం ఉదయం నుంచి ఎడ తెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. దీంతో బొక్కివాగు, ఉచ్చమల్లవాగు, గొల్లగూడ వాగులు పొంగి పారుతున్నాయి. కొండపల్లి- గొల్లగూడ తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన కొట్టుకు పోయింది. మరో వైపు ప్రాణహిత నది ఉప్పొగడంతో తీర ప్రాంత గ్రామాలైన జిల్లెడ, మురళీగూడ, కమ్మర్‌గాం, నందిగాం గ్రామాల్లో సాగు చేసిన పత్తి పంట వందల ఎకరాల్లో నీట మునిగాయి.

**కాగజ్‌నగర్ :** ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కాగజ్‌నగర్ పట్టణం సమీపంలోని పెద్దవాగుకు వరద ఉధృతి పెరిగింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

**కోటపల్లి :** మండలానికి ఆనుకుని ప్రవహిస్తున్న ప్రాణహిత నది ప్రవాహం ఉధృతంగా ఉన్నందున నది పరివాహకప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రాఘవేంద్రరావు , ఎస్ఐ రాజేందర్‌లు సూచించారు. మండలంలోని అన్నారం, అర్జునగుట్ట నది పరివాహక ప్రాంతాల్లోని వరద ప్రవాహాన్ని పరిశీలించడంతో పాటు అంతర్‌రాష్ట్ర వంతెన వద్ద నది ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. నది పరివాహక గ్రామాలైన వెంచపల్లి, సూపాక, ఆల్గామ, పుల్లగామ, జనగాం, సిర్సా, అన్నారం, రాపనపల్లి, అర్జునగుట్ట ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

**వేమనపల్లి :** మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో వేమనపల్లి సరిహద్దు న ప్రవహిస్తున్న ప్రాణహిత నది గురువారం ఉగ్రరూపం దాల్చింది. మండలంలోని కల్లెంపల్లి, సుంపుటం, జాజులపేట, వేమనపల్లి, కేతనపల్లి, ముల్కలపేట తదితర గ్రామాల శివారులోని వందలాది ఎకరాల్లో పత్తి పంట నది బ్యాక్ వాటర్‌తో నీట మునిగింది. వేమనపల్లి నుంచి సుంపుటంకు వెళ్లే రెడ్డుపైకి బ్యాక్ వాటర్ చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ముల్కలపేట నుంచి రాచర్లకు వెళ్లే మార్గంలో బొందచేను ఒర్రె వద్ద నది బ్యాక్ వాటర్ రావడంతో ఈ దారిలో కూడా అధికారులు రాకపోకలను నిలిపివేశారు. ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో చేపలు పట్టేవారు నదిలోకి వెళ్లవద్దని తహసీల్దార్ సంధ్యారాణి, ఎస్ఐ శ్యామ్‌పటేల్‌లు హెచ్చరించారు. వేమనపల్లి నుంచి మహారాష్ట్రకు నాటు పడవల ద్వారా వెళ్లవద్దని అధికారులు సూచించారు.

**నిలిచిన రాకపోకలు...**

**చింతలమానేపల్లి :** మండలంలో బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి దిందా- కేతిని గ్రామాల మధ్య ఉన్న వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో రాక పోకలు నిలిచి పోయాయి. ఏటా వర్షాకాలం ఇదే పరిస్థితి దాపురిస్తోంది. లో లెవల్ వంతెన హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని తాము ఎన్నో పోరాటాలు చేసినా ఫలితం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా వాగులో నుంచి ఎట్టి పరిస్థితుల్లో దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.









## కలెక్టర్‌కు మంత్రి జూపల్లి ఫోన్...



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు.. కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు ఫోన్ చేసి చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్ట జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టామని కలెక్టర్ మంత్రికి వివరించారు.

# విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు





**ముథోల్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ బాసర ఆర్జీయూకేటీలో వసతులపై సమీక్ష

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం బాసర ఆర్జీయుకేటి (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జీ టెక్నాలజీస్)ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఛాంబర్‌లో అధికారులు, బోధన సిబ్బందితో సమావేశమై, విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతులపై సమీక్ష నిర్వహించారు. ప్రవేశాల ప్రక్రియ, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రవేశాల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బోధనేతర సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, బాసర ఐఐఐటి దేశానికే గర్వకారమని, విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోధన, భోదనేతర అంశాల్లో సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వర్క్‌షాపుల స్థితి, అకడమిక్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, నైపుణ్యాభివృద్ధి ప్రధానంగా ఉండేలా విద్యా బోధన సాగాలన్నారు. గేట్, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ సహాయంతో కోచింగ్ అందిస్తున్నట్టు చెప్పారు. ఆగస్టు లో భోజనశాలకు కొత్త గుత్తేదారు నియమిస్తామని, భోజనశాల విస్తరణతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలు, తరగతి గదులు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 3.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' పనులను పరిశీలించి, విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా మంచి తినుబండారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్‌డి మురళి దర్శన్, ఇన్‌చార్జి డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపిడిఓ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### బాసరలో ఘనంగా ముగిసిన
# గురుపౌర్ణమి ఉత్సవాలు

## జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో భక్తజన సందడి



**ముథోల్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో కొనసాగుతున్న పౌర్ణమి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. వేకువజా మున వ్యాసమహర్షి, సరస్వతి, మహాకాళి, మహాలక్ష్మి అమ్మ వార్లకు ఆలయ వైదిక బృందం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రాత: కాల వేళ వ్యాసేశ్వర స్వామికి విశేష ద్రవ్యము లచే మహా అభిషేకం, అలంకరణ, రుద్ర స్వాహకారము, బలి ప్రధానము వంటి పూజలు జరిపి ఉత్సవాలకు పూర్ణాహుతి పలికారు. ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్ ఇతర నాయకులు పాల్గొన్నారు. గురు పౌర్ణమి ఉత్సవాల ముగింపు రోజు సందర్భంగా గురువారం శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వ్యాస మహర్షికి ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పట్టు వస్త్రాలను సమర్పించారు. స్థానిక నాయకులు, ఆలయ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- కదిలించిన కథనం..
- ప్రభాత సమాచారం కథనానికి స్పందన
- వేమనపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన వైద్యాధికారి
- ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలి
- గర్భిణి కొండగొర్ల సోనియా తరహా లాంటి సంఘటనలు పునరావృతం కావొద్దు
- ఘటనపై విచారణ జరిపి నివేదిక అందజేస్తాం
- మంచిర్యాల ఉపవైద్యాధికారి సుధాకర్ నాయక్


ప్రభాత సమాచారంలో ప్రచురితమైన కథనం
ప్రసవవేదన..ఆరణ్య రోదన

**వేమనపల్లి, జూలై 10 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంచిర్యాల జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృపాబాయ్ అన్నారు బుధవారం ప్రభాత సమాచారం దినపత్రికలో "ప్రసవ వేదన.. ఆరణ్య రోదన" శీర్షికన కథనం ప్రచురించడంతో స్పందించి గురువారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. పలు రిజిస్టర్ లను ఆయన తనిఖీ చేసి అనంతరం వైద్య సిబ్బందితో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ ఆసుపత్రికి ప్రజలు వచ్చినప్పుడు వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచిస్తూ ఇక ముందు బుధవారం సుఖప్రసవం కోసం వచ్చిన నిండు గర్భిణి కొండగొర్ల సోనియా తరహా లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఈ ఘటనపై విచారణ జరిపి జిల్లా వైద్యాధికారికి సమగ్ర నివేదిక అందజేస్తామని తెలిపారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని,లోతట్టు ప్రాంతాలలో ఉన్న గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, గ్రామాల వారిగా వైద్య శిబిరాలు నిర్వహించాలని ఏవైనా అనుకోని విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు 108కిగాని పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలని, నార్మల్ డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని లేకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని సూచించారు. ఈసమీక్షలో జిల్లా కమ్యూనిటీ అధికారి వెంకటేశ్వర్ డిపిహెచ్ఎం ఆర్ఎస్ పద్మ, ఎస్సిఓ జగదీష్ వసంత వైద్యాధికారి రాజేష్ సూపర్వైజర్స్ అపరంజి, రాంశెట్టి బాపు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

### పూలాజీ బాబా సమాధిని సందర్శించేందుకు
# వందలాదిగా తరలివచ్చిన భక్తులు

**జైనూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

జైనూర్ మండలంలోని పాట్నాపూర్‌లో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీపరమహంస సద్గురు పూలాజీ బాబా సమాధి దర్శించుకునేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు మహా రాష్ట్ర రాష్ట్రాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి బాబా సమాధిని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా బాబా సంస్థాన్ అధ్యక్షుడు కేశవరావు భక్తులు ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జైనూర్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యే శాసనే నాందేవ్. ఆంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖడే విష్ణు తదితరులు పాల్గొన్నారు.




# బస్సు ప్రమాద విషయమై ఎంఈఓకు ఫిర్యాదు

**ఖానాపూర్, జూలై 10 (ప్రభాత సమాచారం)**



కేరళ ప్రైవేటు పాఠశాల బస్సు ప్రమాద విషయమై ఏబీపీ నాయకులు ఖానాపూర్ ఎంఈఓ కు గురువారం ఫిర్యాదు చేశారు. ప్రైవేటు బస్సుల స్టాండర్డ్ తదితర వాటిని పరిశీలిం చాలన్నారు. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి సదరు పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పిల్లల భద్రత ప్రశ్నార్థకంగా మారు తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**ఆదిలాబాద్, జూలై 10 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా ముందుకు వెళ్తానని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. గురువారం ఆదిలాబాద్ లో ఆమె పర్యటించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన ఆమెను తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సత్కరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు.

